రబీలోనూ అంతంతే

- తగ్గిన సాగు విస్తీర్ణం - సాధారణ సాగులో 27 శాతానికే పరిమితం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగు విస్తీర్ణం తగ్గింది. రబీలోనూ సాగు అంతంత మాత్రంగానే ఉంది. సాగు విస్తీర్ణం తగ్గింది. సాధారణ సాగులో 27 శాతానికే సాగు పరిమితమైంది. వర్షాభావం కొనసాగితే వేసిన కొద్దిపాటి పంటలు కూడా చేతికందే పరిస్థితి లేదని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు...

కర్నూలు జిల్లాను వర్షాభావం వెంటాడుతోంది. ఫలితంగా సాగు విస్తీర్ణం తగ్గుతోంది. ఖరీఫ్‌లోని పరిస్థితే రబీలోనూ కనిపిస్తోంది. రబీ సీజన్‌లో అక్టోబర్‌లో ప్రారంభం కాగా అక్టోబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా చినుకు జాడ లేదు. వంద శాతం లోటు వర్షపాతం నమోదైంది. దాని ఫలితం సాగు మీద పడింది. సాధారణ సాగులో ఇప్పటి వరకూ 27 శాతం పంటలు మాత్రమే సాగయ్యాయి. జిల్లాలో మొత్తం రబీ సాధారణ సాగు విస్తీర్ణం 3,04,182.5 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 82,272.5 ఎకరాలు మాత్రమే సాగైంది. గతేడాది 1,04,557.5 ఎకరాలు సాగు చేశారు. జిల్లాలో రబీలో ప్రధానంగా శనగను సాగు చేస్తారు. శనగ సాధారణ విస్తీర్ణం 1,81,087.5 ఎకరాలు కాగా గతేడాది రబీలో 75,782.5 ఎకరాలు సాగు కాగా ఈ ఏడాది ఆ సంఖ్య 49,022.5 ఎకరాలకు పడిపోయింది. వరి సాధారణ సాగు 11,835 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 242.5 ఎకరాల్లో మాత్రమే సాగైంది. కంది సాధారణ సాగు 295 ఎకరాలు కాగా 15 ఎకరాల్లో, పెసర సాధారణ సాగు 57.5 ఎకరాలు కాగా 2.5 ఎకరాల్లో, మినుము సాధారణ సాగు 1,417.5 ఎకరాలు కాగా 325 ఎకరాల్లో ఇప్పటి వరకూ సాగు చేశారు. జిల్లాలో వేరుశనగ సాధారణ సాగు విస్తీర్ణం 37,835 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 10,557.5 ఎకరాల్లో సాగైంది. ప్రొద్దుతిరుగుడు సాధారణ సాగు 1145 ఎకరాలు కాగా 165 ఎకరాల్లో సాగు చేశారు. ఆముదం సాధారణ సాగు 330 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ కేవలం 17.5 ఎకరాల్లో సాగైంది. మిరప సాధారణ సాగు విస్తీర్ణం 1,590 ఎకరాలు కాగా 740 ఎకరాల్లో సాగు చేశారు. జిల్లాలో మొక్కజొన్న సాధారణ సాగు 14,330 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 4,302.5 ఎకరాల్లో సాగు చేశారు. రబీలో ఉల్లి సాధారణ సాగు 6,042.5 ఎకరాలు కాగా కేవలం 1,662.5 ఎకరాల్లోనే సాగైంది. వాము సాధారణ సాగు విస్తీర్ణం 3,830 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 1,192.5 ఎకరాల్లో సాగు చేశారు.

చిరుధాన్యాలపైనా ప్రభావం : జిల్లాలో వర్షాభావం చిరుధాన్యాల సాగుపైనా ప్రభావం చూపింది. జిల్లాలో రబీలో జొన్న, సజ్జ, కొర్ర చిరుధాన్యాలను సాగు చేశారు. జొన్న సాధారణ సాగు విస్తీర్ణం 30,595 ఎకరాలు కాగా గతేడాది 9,007.5 ఎకరాల్లో సాగైంది. ఆ విస్తీర్ణం ఈ ఏడాది 7,802.5 ఎకరాలకు పరిమితమైంది. సజ్జ సాధారణ సాగు విస్తీర్ణం 1,622.5 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 122.5 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. జిల్లాలో కొర్ర సాధారణ సాగు విస్తీర్ణం 2,277.5 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 142.5 ఎకరాల్లో సాగైంది. వర్షాభావ పరిస్థితులు కొనసాగితే సాగు చేసిన కొద్ది పాటి పంటలు కూడా ఎండిపోయి నష్టాలపాలయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మూడెకరాల్లో ఎకరాలోనే సాగు

నాకు మొత్తం మూడెకరాల పొలం ఉంది. సరైన సమయంలో వర్షాలు కురవకపోవడంతో రెండెకరాలు వేరే రైతుకు కౌలుకిచ్చి ఒక ఎకరా పొలంలో మాత్రమే వరి పంట సాగు చేస్తున్నాను.

- మల్లేశప్ప, హోళగుంద.

పొలం మొత్తం ఖాళీగా పెట్టుకున్నాం

నాకు మొత్తం ఐదెకరాలు పొలం ఉంది. ఖరీఫ్‌లో ఒక ఎకరాలో ఉల్లి, రెండు ఎకరాల్లో మిరప వేశాను. వర్షాలు లేక ఎదుగుదల లేక పీకేశాం. ఇప్పుడు కూడా వర్షాలు లేకపోవడంతో పొలం మొత్తం ఖాళీగా పెట్టుకున్నాం.

- హనుమంతు, తిమ్మందొడ్డి, సి.బెళగల్ మండలం.

వర్షం మీదనే ఆధారపడ్డాం

నాకు పదెకరాలు పొలం ఉంది. ఖరీఫ్‌లో పది ఎకరాల్లోనూ పత్తి పంట వేశాను. వర్షాలు లేక దిగుబడి సరిగ్గా రాలేదు. ఇప్పుడు కూడా వర్షాలు లేకపోవడంతో రెండు ఎకరాల్లో జొన్న, మరో రెండెకరాల్లో వాము సాగు చేశాను. వర్షం మీదనే ఆధారపడ్డాం. వర్షాలు కురవకపోతే ఆ పంట కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదు.

- శివ కుమార్, పెద్ద హరివాణం, ఆదోని మండలం.

ప్రభుత్వ లక్ష్యం అపహాస్యం

- నాలుగేళ్లలో ముఖం చూపని ఎండియు వాహనం
- ఆ కాలనీల ప్రజలకు తప్పని తిప్పలు
- ఎవరికి మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

పేద ప్రజల రేషన్ పంపిణీ సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన మొబైల్ డెలివరీ యూనిట్ (ఎండియూ) వాహనాల ద్వారా పేదల ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ అన్న ప్రభుత్వ లక్ష్యం అపహాస్యం అవుతోంది. ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి నాలుగేళ్లయినా ఆ వాహనం ఆ కాలనీలకు ఒక్క సారి కూడా వెళ్లలేదు. వాహనాన్ని ఏర్పాటు చేసి నాలుగు ఏళ్ళు గడిచిన ఆ వాహనం మొహం కాలనీవాసులు చూడలేదంటే ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం ఏ పాటిదో ఇట్లే అర్థమవుతుంది...

పేద ప్రజలందరి ఇంటి వద్దకే నేరుగా రేషన్‌ను తీసుకెళ్లి పంపిణీ చేసే లక్ష్యంగా ఈ.తాంద్రపాడు గ్రామానికి ఒక ఎండియు వాహనాన్ని ఏర్పాటు చేసింది. గ్రామంలో నాలుగు రేషన్ షాపులు పరిధిలో ఈ వాహనం సరఫరా చేయాల్సి ఉంది. గ్రామంలోని టీజీవి నగర్, ఇందిరమ్మ కాలనీల్లో దాదాపు 500 రేషన్ కార్డులున్నాయి. ఆ రేషన్ కార్డుదారులకు మాత్రం ఈ సేవలు అందని ద్రాక్షగా మారాయి. సేవలను ప్రారంభించిన నాలుగేళ్లలో ఏ ఒక్కరోజు సదరు కాలనీ వాసులు ఎండీయూ వాహన మొహాన్ని చూడలేదు. సదరు కాలనీవాసులు రేషన్ కార్డులు పట్టుకొని గ్రామంలోని ఇతర రేషన్ షాపులకు, పొరుగు గ్రామాలైన గొందిపర్ల పంచలింగాల రేషన్ షాపులకు నడుచుకుంటూ వెళ్లి రేషన్ తెచ్చుకోవాల్సిన దుస్థితి వారికి ఎదురవుతోంది. ఓవైపు పనులు మానుకొని పొరుగు రేషన్ షాపులకు వెళితే అక్కడి రేషన్ షాప్ కార్డుదారుల నుంచి చిత్కారాలు, చీదరింపులు తప్పడం లేదు. అనేక సందర్భాల్లో వంతుల పేరుతో కార్డుదారుల మధ్య కలహాలు ఇక్కడ సర్వసాధారణమే అవుతున్నాయి. రేషన్ కోసం మహిళలు, వృద్ధులు పొరుగు రేషన్ షాపులకు ఒకటి నుండి మూడు కిలోమీటర్లు చొప్పున రాను పోను గరిష్టంగా ఆరు కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి వస్తోంది. మహిళలు, వృద్ధులు తీవ్ర అవస్థలను ఎదుర్కోవాల్సి వస్తోంది.

ఆలకించే వారెవరు..?

సమస్యను కాలనీకి వచ్చిన ప్రతి అధికారికి, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నారు. సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి తయారయింది. గతంలో కలెక్టర్‌కు, ఇటీవల గ్రామంలో నిర్వహించిన గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో కేవలం గత రెండు నెలలు మాత్రమే తాత్కాలికంగా రేషన్ షాపును ఏర్పాటు చేసి ఆపై మానేశారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎన్ని మార్లు విన్నవించినా సమస్యను ఆలకించే వారెవరు అన్న నిరాశ, నిస్పృహలు కాలనీ వాసులను వేధిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ కాలనీకి ఎండియు వాహనం ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేయాలని కోరుతున్నారు.

పని మానుకోవాల్సిందే

రేషన్ కోసం పని మానుకోవాల్సి వస్తోంది. గొందిపర్లకు సుమారు రెండున్నర కిలోమీటర్లు రానుపోను 5 కిలో మీటర్లు నడిచి వెళ్లి రావాల్సి వస్తుంది.

- మద్దమ్మ, టిజివి నగర్.

చీదరించుకుంటున్నారు

గ్రామంలో ఇతర రేషన్ షాప్‌ల దగ్గరికి రేషన్ కోసం వెళితే అక్కడి కార్డుదారుల నుంచి చివాట్లు, చిత్కారాలు తప్పడం లేదు. నాలుగేళ్ల నుంచి ఏ ఒక్క రోజు కాలనీకి బండి రాలేదు.

- లక్ష్మీదేవి, ఇందిరమ్మ కాలనీ.

పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం

సమస్యను పరిష్కరించాలని గతంలో కలెక్టరుకు ఫిర్యాదు చేశాం పలువురు ప్రజాప్రతినిధులకు దృష్టికి తీసుకెళ్లాం. ఈ నెల ఒకటో తేదీలోపు సమస్యను పరిష్కరించకుంటే కలెక్టరేట్ వద్ద ధర్నాకు పూనుకుంటాం.

- ఎస్.బాలపీర, సర్పంచి, ఈ.తాండ్రపాడు

మొబైల్స్, మెడికల్ షాపుల్లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

కర్నూలు ఉమ్మడి జిల్లాలో పలు మొబైల్ షాప్స్, మెడికల్ షాపుల్లో జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించామని ఆర్‌విఇఒ నీలం పూజిత అన్నారు. బుధవారం కర్నూలు నగరం, నెహ్రూ రోడ్డులోని యుకాన్ ప్లాజాలో పలు మొబైల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. డివిఆర్ మొబైల్స్, పార్వతి మొబైల్స్, మారుతి మొబైల్స్ ఎస్ఆర్ మొబైల్స్, న్యూ శ్రీను మొబైల్స్, కెవిఎన్ మొబైల్స్, రామ్ డెక్ మొబైల్స్, మహాలక్ష్మి మొబైల్స్ షాపుల్లో నిబంధనలకు విరుద్ధంగా మొబైల్ యాక్సెసరీస్ ఉత్పత్తులను అమ్ముతున్నట్లు గుర్తించామన్నారు. ప్రధానంగా ఉత్పత్తిదారుల వివరాలు, ఎమ్మార్పీ, కంప్లయింట్ నెంబర్, ప్యాకింగ్ చేసిన వివరములు ప్యాకింగ్ పై లేనట్లు గుర్తించారన్నారు. చర్యలు భాగంగా రూ.55000 జరిమానాను విధించమన్నారు. ఈ తనికీల్లో విజిలెన్స్ సిఐరామకష్ణ, ఎమ్మార్వో వెంకటరమణ, లీగల్ మెట్రాలజీ అధికారి ఖాజా ఉన్నారన్నారు. నంద్యాల పట్టణంలో డాక్టర్ ప్రెస్క్రిప్షన్ లేకుండా, ఫార్మసిస్టు లేకుండా మందులను అమ్ముతున్న ఆంధ్ర మెడికల్, బిస్మిల్లా మెడికల్స్, కాత్యాయని మెడికల్స్, అపోలో మెడికల్స్ షాపులను తనిఖీ చేసి కేసు నమోదు చేశామన్నారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ సిఐలు నాగరాజు యాదవ్ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

తనిఖీలు చేపడుతున్న అధికారులు

గూడూరులో సమస్యలు పరిష్కరించాలి

- స్పందనలో కలెక్టర్‌కు వినతులు

ప్రజాశక్తి-గూడూరు

గూడూరు మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ డాక్టర్ జి.సృజనకు పలురువు వినతులను సమర్పించారు. గూడూరులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో బుధవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు జాయింటి కలెక్టర్ ఆయా శాఖల అధికారులు ప్రజలనుంచి వినతులను స్వీకరించారు.

గూడూరు మున్సిపల్ కౌన్సిలర్లు మల్లాపు బుడ్డంగలి, కోడుమూరు షాషావలి, కురుకుంద విజయ్ కుమార్ గూడూరు పట్టణంలో నెలకొన్న సమస్యలను వివరించారు. జగనన్న కాలనీలలో ప్రజలకు ఇచ్చిన ఇంటి పట్టాలకు ఇప్పటి వరకు స్థలాలు చూపెట్టలేదని, వారందరికీ ఇంటి స్థలాలు చూపెట్టాలని కోరారు. గూడూరు నగర పంచాయతీలో రోడ్డు విస్తరణ చెప్పట్టాలని కోరారు. గూడూరు నగర పంచాయతీ లోని హిందూ ముస్లిం స్మశాన వాటికలలోని ముళ్లపొదలను తొలగించి ఆ రహదారులకు మరమ్మతులు చేయాలని కోరారు. గూడూరు నగర పంచాయతీలోని వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రం, మున్సిపల్ కొత్త భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని వినతిపత్రం అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలని కర్నూలు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ వినతి

గూడూరు నగర పంచాయతీలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ పలు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. గూడూరు నగర పంచాయతీలో శాశ్వత తాగునీటి పరిష్కారం కొరకు చేపట్టిన ఎఐఐబి స్కిమ్ పనులు మధ్యలోనే నిలిచిపోయాయని, వెంటనే యుద్ధ ప్రాతిపతకాన పనులు పూర్తి చేసి గూడూరు నగర పంచాయతీ తాగునీటి కష్టాలు తీర్చాలని కోరారు. కోడుమూరు నుండి గూడూరు వరకు పంచాయతీరాజ్ రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడం వల్ల ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందులు గురవుతున్నారని, కనీసం అంబులెన్స్ వెళ్లే స్థితిలో కూడా ఈ రోడ్డు లేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వెంటనే రోడ్డు వేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. గూడూరు మండలంలోఉల్లి, మిరప,వేరుశనగ పంటలకు డిసెంబర్ చివరి వరకు సాగునీరు అందించి రైతులను పంటలను కాపాడాని కోరారు. ఈ సమస్యలపై కలెక్టర్ సంబంధిత అధికారులను పిలిపించి యుద్ధ ప్రాతిపతకన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కార్యదర్శి రేవుల గోవిందు, వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు సంఘాల మధు, తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ వై.నాగరాజు బాబు, రైతులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ సృజన, జెసి నారపురెడ్డి మౌర్య

ప్రజల సమ్యలు అడిగి తెలుసుకుంటున్న కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

99 శాతం హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్ : ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఇచ్చిన హామీలలో 99 శాతినికిపైగా నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఎ.హాఫీజ్ ఖాన్ అన్నారు. బుధవారం కర్నూలు నియోజకవర్గ పరిధిలోని, 44వ వార్డు 115వ సచివాలయం సీతారాం నగర్, వెంకటరమణ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అవినీతి రహిత సంక్షేమ పాలనకు తమ ప్రభుత్వం ఆదర్శమని పేర్కొన్నారు. రోసారి జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు వచ్చాయి. అక్కడికక్కడే అధికారులకు ఫోన్లు చేసి పరిష్కరించాలని ఆదేశించారు. 44వ వార్డు కార్పొరేటర్ రాజేశ్వర్ రెడ్డి, గోశాల చైర్మన్ అది మోహన్ రెడ్డి, రైల్వే ప్రసాద్, భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, జాన్‌మేరి, జ్యానందం, భాను, స్వాతి, ఖాజా, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

రానున్నది టిడిపి, జనసేన ప్రభుత్వమే : టిజి.భరత్

మౌర్య ఇన్లో టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ :

తెలుగుదేశం పార్టీ నేతలు జనసేన పార్టీ నేతలందరితో కలిసి సమన్వయం చేసు కుంటూ కలిసి కట్టుగా ప్రజల్లోకి వెళతామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి.భరత్ అన్నారు. నగరంలోని మౌర్య ఇన్ లో టిజి భరత్ అధ్యక్షతన టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిజి భరత్‌తో పాటు, అబ్జర్వర్ శ్రీనివాసమూర్తి, జనసేన నేతలు హర్షద్ భవిష్యత్ కార్యచరణపై చర్చించారు. టిజి భరత్ మాట్లాడుతూ ఇరు పార్టీల ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి వెళ్లి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి చేపట్టిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో జనసైనికులు కూడా పాల్గొనాలన్నారు. ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. టిడిపి నేతలు మన్సూర్ ఆలీఖాన్, అబ్బాస్, జేమ్స్, నరసింహులు, జనసేన నేతలు పవన్, అనిత, సతీష్, ప్రకాష్, వార్డు ఇంచార్జీలు, జన సైనికులు, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిజి.భరత్

కుప్ప కూలిన టమోటా ధర

-కిలో రూ.50 నుంచి రూ. 2 పతనం
-టమోటో మార్కెట్లో నకిలీ వ్యాపారస్తులు చలామణి

ప్రజాశక్తి-పత్తికొండ: పత్తికొండ వ్యవసాయ మార్కెట్లో బుధవారం టమోటా ధరలు పతనం కావడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు. గత రెండు రోజుల క్రితం కిలో రూ.50 పలకడంతో రైతులు ఆనంద పడ్డారు. టమోటా పంట సాగు చేయడానికి పెట్టుబడి, చేసిన అప్పులు తీరుతాయిలే అనుకున్న లోపే ధర పూర్తిగా పతనం కావడంతో అయోమయంలో పడ్డారు. కిలో రూ.2 ధరతో వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్ ప్లాట్ ఫారంలో టమోటాలను పారబోసి ఖాళీ గంపులను తీసుకెళ్తూ, వ్యాపారస్తులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారస్తులు సిండికేట్ కావడంతోనే ధర తగ్గిస్తున్నారని రైతుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. మునుపెన్నడు లేని విధంగా మార్కెట్లోకి నకిలీ వ్యాపారస్తులు చలామణి కావడంతో వారి చేతిలో రైతులు మోసపోతున్నారు. రాష్ట్రంలోని మదనపల్లి తర్వాత పత్తికొండలో టమోటా క్రయవిక్రయాలు ఎక్కువగా జరుగుతాయి. మార్కెట్లో వ్యాపారస్తులు మోసాలకు పాల్పడుతున్న జిల్లా ఉన్నతాధికారులు నిద్రావస్థలో ఉన్నారు. సిండికేట్ వ్యాపారులు ఇచ్చే ముడుపులను తీసుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని రైతు సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి సాధించి టమోటాకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.

టమోట మార్కెట్లో నకిలీ వ్యాపారస్తులు చలామణి

టమోటాను ఇంటికి తీసుకెళుతున్నా...
రైతు చిన్న పులికొండ గ్రామం పత్తికొండ మండలం

పులికొండ గ్రామం నుండి పత్తికొండ టమోటా మార్కెట్ కు 40 బాక్సులు మార్కెట్ కు తీసుకొచ్చాను. కిలో రూ .2 కొనుగోలు చేశారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో టమోటాలు ఇంటికి తీసుకెళ్తున్నానని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారస్తులు రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

దూపాడు- ఓర్వకల్- బేతంచర్ల రైల్వే లైన్ సర్వే : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

దూపాడు నుండి బేతంచర్లకు వయా ఓర్వకల్లు కొత్తగా రైల్వే లైన్ పనులు సంబంధించిన సర్వే త్వరగా పూర్తిచేయాలని రైల్వే అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన కోరారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్... రైల్వే అధికారులు, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ అధికారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఫైనల్ లొకేషన్ సర్వే పనులు ఎంతవరకు వచ్చిందని రైల్వే అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు సమాధానమిస్తూ ఒక నెల క్రితమే సర్వేకు అనుమతి వచ్చిందని, రైల్వే ఏజెన్సీ ద్వారా సర్వే జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నందున ఆదేశాలు జారీ కాలేదని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే పనులు త్వరగా పూర్తి చేసే చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులను కోరారు. డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను మంచిగా చేయాలని స్టేషన్లో వచ్చే ప్రాంతాలు ప్రత్యేకంగా గుర్తించాలని అధికారులకు సూచించారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌లో జరిగే అభివృద్ధి గురించి తెలియజేస్తూ అక్కడ నుండి ఏ విధమైన ఉత్పత్తులు వస్తాయన్న విషయం త్వరలో వివరంగా తెలుపు తామని రైల్వే వారికి తెలియజేశారు. రైల్వే అధికారుల కోరిక మేరకు దూపాడు రైల్వే స్టేషన్ దగ్గర గోడౌన్స్ నిర్మాణానికి కావలసిన స్థలం విషయంలో పూర్తి సహకారం అందిస్తామన్నారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ మాట్లాడుతూ దిన్న దేవరపాడు దగ్గర ఉన్న రైల్వే లెవెల్ క్రాసింగ్ ను రోడ్డు అండర్ బ్రిడ్జిగా మార్చాలని రైల్వే అధికారులను కోరారు. కర్నూలులో ప్రస్తుతం ఉన్న రైల్వే స్టేషన్ కు వెనక నుండి మరొక ప్రవేశ ద్వారం ఏర్పాటు చేయడానికి కావలసిన భూసేకరణ విషయంలో సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ మేనేజర్ కృష్ణమోహన్, సందీప్, రాజేష్ (కన్సల్టెంట్) రైల్వే అధికారుల నుండి బాలాజీ, కిరణ్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ హైదరాబాద్, నాగేశ్వర్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కర్నూలు, రవీంద్ర సీనియర్ సెక్షన్ ఇంజనీర్ (వర్క్స్), సురేష్ బాబు సీనియర్ డిసిఎం, మున్నాజీరావు చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ కర్నూలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టరేట్ డాక్టర్ జి.సృజన

బోగస్ ఓట్లను తొలగిస్తాం

ఓటర్ జాబితా సవరణలో భాగంగా బోగస్ ఓట్లను తొలగిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024 పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బిఎల్‌ఒలతో ఫోటో సిమిలర్ ఎంట్రీస్ లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలపడంతో పాటు బిఎల్‌ఒలు కూడా వారి విధులు సమర్థవంతంగా నిర్వహించేలా చూస్తామన్నారు. అందుకు గాను బిఎల్‌ఒలతో ఫిజికల్ గా చెక్ చేయించి ఎటువంటి అనామోలీస్ ఉన్నా కూడా వాటిని పరిశీలించి పరిష్కరించడంతో పాటు కుటుంబ సభ్యులు అందరూ ఒకే పోలింగ్ కేంద్రానికి వారిని అనుసంధానం చేసేలా చర్యలు తీసుకుంటామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. సమావేశంలో డిఆర్ఒ మధుసూదన్ రావు, వైసిపి జనరల్ సెక్రెటరీ కె.పుల్లారెడ్డి, తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ ఎల్‌వి.ప్రసాద్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు వివరిస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్

కబ్జాలు, అక్రమాలు చేస్తున్న టిడిపి నాయకులు

కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ విమర్శ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : అక్రమాలకు, కబ్జాలకు టిడిపి నాయకులు పాల్పడుతున్నారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. బుధవారం కర్నూలు మండలం గార్గేయపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ... సంక్షేమం, అభివృద్ధిని పేదల దరికి చేర్చాలన్న లక్ష్యంతో పలు సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. సంక్షేమ పథకాలను పట్ల ప్రజలను ప్రభుత్వం సోమరులుగా మారుస్తోందంటూ టిడిపి అనవసరమైన విమర్శలు చేస్తుందన్నారు. గాంధీజీ, అంబేద్కర్,అబ్దుల్ కలాం, అమర్త్యసేన్ వంటి మహామహులు సంక్షేమాన్ని గురించి చెప్పిన మాటలను నిజం చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. టిడిపి నాయకులు ప్రజలకు మేలు చేయకపోగా ప్రభుత్వ స్థలాలను చెరువు భూములను కబ్జాల చేస్తున్నారని విమర్శించారు. టిడిపి సీనియర్ నేతగా చెప్పుకునే ఓ వ్యక్తి ఏకకాలంలో గార్గేయపురం చెరువులో 5 ఎకరాల భూమిని కబ్జా చేశారన్నారు. తప్పుడు మార్గంలో రిజిస్టర్ కూడా చేసుకున్నారన్నారు. చెరువులు, వాగులు, వంకలు సంబంధించిన భూములను రిజిస్టర్ చేయరాదని సుప్రీంకోర్టు నిబంధనలు స్పష్టంగా ఉన్నాయన్నారు. అన్నీ తెలిసి సదరు నాయకుడు కబ్జాలకు పూనుకొన్నాడని విమర్శించారు. కర్నూలు మండలం పరిధిలో తన నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే రూ.కోట్లు ఖర్చు చేసి దీర్ఘకాలంగా కాలం చెల్లిన రోడ్లను నూతనంగా నిర్మించామన్నారు. అనేక గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించామన్నారు.ఎంపిపి వెంకటేశ్వరమ్మ ,గార్గేయపురం సర్పంచి సోమేశ్వరమ్మ, ఎంపిటిసి జ్యోతిలత, మాజీ వైస్ ఎంపిపి ధర్మవరం వాసు, మాజీ సర్పంచ్ ఏసేపు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సి బెళగల్ మండలంలో 'అవీ - ఇవీ'

ప్రజాశక్తి-సి.బెళగల్

మండలంలోని బురాన్ దొడ్డిలో ఎమ్మెల్యే సుధాకర్ మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం చేపట్టారు. వచ్చే ఎన్నికల్లో కూడా ప్రభుత్వ పథకాలే జగనన్న గెలుపునకు కీలకమని పేర్కొన్నారు. మండలంలోని రైతులకు అవసరమైన ఎరువులు సిద్ధంగా ఉన్నాయని కొరత రానివ్వమని ఎఒ మల్లేష్ కుమార్ పేర్కొన్నారు. సి బెళగల్ లోని గ్రంథాలయంలో లైబ్రేరియన్ వెంకటరమణ 56 వారోత్సవాల భాగంగా అధికారులు ఇఒఆర్‌డి సందీప్, ఎంఇఒ జ్యోతిలను ఆహ్వానించి వినాయక డిగ్రీ విద్యార్థుల, ఉపాధ్యాయులతో పుస్తక ప్రదర్శన చేసి మారకద్రవ్యాలపై అవగాహన కల్పించారు.

త్వరలో తాగు, సాగు నీరందిస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కోసిగి

కోసిగికి త్వరలోనే శుద్ధమైన తాగునీరు, పొలాలకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. బుధవారం మండల ఇన్‌ఛార్జీ పి.మురళీ మోహన్ రెడ్డితో కలిసి పులికనుమ రిజర్వాయర్ నుంచి తాగు, సాగునీరు అందించేందుకు ట్రయల్ రన్‌ను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ప్రారంభించారు. పులికనుమ రిజర్వాయర్ సమీపంలో దాదాపు రూ.6 కోట్లతో చేపట్టిన పనులను గురు రాఘవేంద్ర ప్రాజెక్టు ఇఇ రాజశేఖర్, డిఇ మురళీ, ఎఇ ప్రేమ్, పద్మ ఇంజినీరింగ్ ఏజెన్సీ మోహన్‌తో పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపిపి ఈరన్న, బెట్టనగౌడ్, శ్రీనివాస రెడ్డి, ఎన్.నాగరాజు, మహంతేష్ స్వామి, సౌఖత్ అలీ, జగదీష్ స్వామి, ఉస్మాన్, బసిరెడ్డి, నరసింహులు గౌడ్, బుళ్లి నరసింహులు, హోళగుంద కోసిగయ్య, మల్లికార్జున గౌడ్, శివారెడ్డి పాల్గొన్నారు.

ట్రయల్ రన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నామమాత్రంగా మండల పరిషత్ సమావేశం

- పూర్తిస్థాయిలో హాజరుకాని ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సాధారణ సర్వసభ్య సమావేశం నామమాత్రంగా సాగింది. ఎంపిపి బడాయి దానమ్మ అనారోగ్య కారణాల వల్ల సమావేశానికి హాజరు కాలేదు. వైస్ ఎంపిపి పుష్పావతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలువురు సభ్యులు సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. పూర్తిస్థాయిలో ప్రతినిధులు హాజరు కాలేదు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై సర్పంచులు, ఎంపిటిసిలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు వివిధ శాఖల అధికారులు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంఇఒ శివరాములు మాట్లాడారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులతో పాటు వలసలు వెళ్లకుండా ఉండేందుకు అవసరమైన ప్రాంతంలో సీజనల్ హాస్టల్‌ను కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పేరుకుపోయినప్పటికీ, విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సర్పంచులు, ఎంపిటిసిలు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. గత సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదని ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, అధికారులు స్పందించకపోవడంతో సమస్యలు తీవ్రమవుతున్నాయని ఎంపిటిసిలు సభ దృష్టికి తెచ్చారు. సంబంధిత అధికారులు పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో ఆవేదన వ్యక్తం చేశారు. జడ్‌పిటిసి అరుణమ్మ, హౌసింగ్ డిఇ రవికుమార్, భూ రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ పెద్దయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యులు అస్లాం ఖాద్రి, మండల కోఆప్షన్ సభ్యులు వాదిరాజ్, ఐఒఆర్‌డి నాగరాజు, ఎంఇఒలు శివరాములు, శ్రీనివాసులు, ఎఇలు నాగమల్లయ్య, మాలిక్ బాష, షఫీవుల్లా, ఈశ్వర్, చెన్నయ్య, పశుసంవర్ధక శాఖ వైద్యులు విజయ, ఎపిఒ చంద్రశేఖర్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ లీల, సర్పంచులు రామ, వరదప్ప, నారాయణ, ప్రహ్లాద్ యాదవ్, ఎంపిటిసిలు బసప్ప పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ గీతావాణి

ఇచ్చిన మాట నిలుపుకుంటున్నాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆదోని

'గడపగడపకు'లో స్థానికులకు ఇచ్చిన మాటను నిలుపుకోవడమే విధిగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని 41వ వార్డు ఇన్‌ఛార్జీ దుర్గప్ప అధ్యక్షతన కొత్తగా సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తనకు రాజకీయం, రాజ్యాధికారం ముఖ్యం కాదని, ప్రజల సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా సహించేది లేదన్నారు. మురుగునీటి కాలువలపై అక్రమంగా కట్టడాలు నిర్మించుకోవడం, అక్కడికి వెళ్లడానికి కూడా వీల్లేకుండా స్థలాలను ఆక్రమించుకుని నివసించడంపై అసహనం వ్యక్తం చేశారు. అక్రమ కట్టడాలు ఎవరు నిర్మించినా సహించేది లేదని, చివరకు వైసిపి వారైనా సహించనని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ కామాక్షి బ్రహ్మయ్య ఉన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

తెలంగాణకు కూలీలు

ప్రజాశక్తి -పెద్దకడబూరు

మండలంలోని చిన్నకడబూరుకు చెందిన వ్యవసాయ కూలీలు తెలంగాణలోని జహీరాబాద్‌కు టెంపో వాహనంలో బుధవారం పిల్లాపాపలతో వలస వెళ్లారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతినడంతో గ్రామంలో పనులు కరువయ్యాయి. ఉపాధి లేక తెలంగాణలోని జహీరాబాద్‌లో పత్తి పంట తీయడానికి వలస బాట పడుతున్నారు. ఇంటి వద్ద పిల్లలను చూసుకునే వారు లేకపోవడంతో బడికెళ్లే పిల్లలను సైతం తమ వెంట తీసుకెళ్తున్నారు.

'సెల్‌ఫోన్ వద్దు.. పుస్తకాలు ముద్దు...'

ప్రజాశక్తి - ఆస్పరి

విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి పుస్తకాలకు దగ్గరవ్వాలని గ్రంథాలయ అధికారి విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా నోబుల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ పాల్గొని పుస్తక పఠనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. యువత, విద్యార్థులు చిన్నప్పటి నుంచే పుస్తక పఠనాన్ని అలవరుచుకోవాలని తెలిపారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు అలవాటు పడకుండా పుస్తకాలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు రామకృష్ణ, వార్డు మెంబర్ అలీ బాష, పాఠకులు యుగంధర్, రామకృష్ణ, శివ, రంగస్వామి, గోవింద పాల్గొన్నారు. **కౌతాళం** గ్రంథాలయంలో పుస్తక పఠనంతో పాటు మారకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మధు లీల మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. **పెద్దకడబూరు** గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. జాలవాడి మండల పరిషత్ పాఠశాలలో పదాల అంత్యాక్షరి, పద్యాల పోటీ, డ్రాయింగ్, మ్యూజికల్ చైర్స్, కథలు చెప్పడం వంటి పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ఆశాజ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్టోరియామ్మ, ఉపాధ్యాయులు నాగరాజు, సుజాత, శివకుమార్ పోటీలను నిర్వహించారు.

ఆలూరు : గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రతేడాదిలాగే ఈ ఏడాది వారోత్సవాల సందర్భంగా విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు 6, 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో బాలురు-1, మోడల్ స్కూల్, గిరిజన ఆశ్రమ బాలుర, ప్రయివేట్ ఘాజి పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారని చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందజేస్తామన్నారు.

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

చంద్రబాబుతోనే ఆంధ్ర రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు తెలిపారు. బుధవారం ఆదోనిలోని 31వ వార్డు వడ్డెగేరిలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను, బాండ్లను అందించి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడారు. అమరావతిని అభివృద్ధి చేసి సాఫ్ట్‌వేర్ రంగాన్ని బలోపేతం చేసే దిశగా బాబు అడుగులు వేశారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధిని గాలికొదిలేసిందని విమర్శించారు. మరోసారి బాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తారని వివరించారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడితే చేయబోయే అభివృద్ధి, సంక్షేమాల గురించి తెలిపారు. 20 లక్షల మంది యువతకు ఉపాధి, రూ.3 వేల నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకూ ఏటా రూ.20 వేలు, ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు, ప్రతి విద్యార్థికి రూ.15 వేలు, ప్రతి స్త్రీకి నెలకు రూ.1500, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, స్త్రీలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారని తెలిపారు. బసాపురం రామస్వామి, జయరామ్, వెంకన్న, తిమ్మప్ప, వెంకటేష్, చిట్టి పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టోను వివరిస్తున్న ఉమాపతి నాయుడు

అర్హులైన ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

అర్హులైన ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. బుధవారం మండలంలోని మండిగిరి పంచాయతీ పరిధిలో శాంతి ఎస్టేట్‌లో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ప్రతి గడపకూ తిరిగి పథకాలను వివరించారు. ఏ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో వివరించారు. ఆయా కుటుంబాల్లో ఏయే సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకుని, వాటిని అక్కడే ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు. మండిగిరి మాజీ సర్పంచి శేషిరెడ్డి, శ్రీవిద్యా స్కూల్ వినోద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వైసిపి నాయకులు సాదాపురం మురళీ, కళ్లుపోతుల సురేష్, శ్రీకృష్ణదేవరాయలు, హుస్సేనప్ప పాల్గొన్నారు. **కోసిగిలోని** 5వ సచివాలయంలో రెండో రోజు 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి మండల జెసిఎస్ ఇన్‌ఛార్జీ పి.మురళీమోహన్ రెడ్డి కలిసి గ్రామంలో పర్యటించారు. అనంతరం బీరప్ప దేవాలయంలో అంగన్వాడీ కార్యకర్తలు వరలక్ష్మి, భీమలింగమ్మ, దేవి, శైలజ, లత గర్భిణులకు ఏర్పాటు చేసిన సీమంతంలో పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కాలనీవాసుల కోరిక మేరకు బీరప్ప గుడి నుంచి రైల్వే ట్రాక్ వరకు సిసి రోడ్డు మంజూరు చేయడంతో పాటు డ్రెయినేజీ కాలువకు అడ్డంగా కల్వర్టు నిర్మాణానికి హామీ ఇచ్చారు. **మంత్రాలయం** మండలంలోని సూగూరు గ్రామంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసిపి మండల అధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర యువజన విభాగం నాయకులు వై.ప్రదీప్ రెడ్డి మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్ లెట్‌ను అందజేసి పథకాల వివరాలను వివరిస్తూ ముందుకు సాగారు. గడపగడపకు తిరుగుతున్న సమయంలో వృద్ధులు, వికలాంగులను పలుకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు వైసిపి నాయకులకు పలువురు నాయకులు శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. ఎస్ఐ వేణు గోపాల్ రాజ్ పాల్గొన్నారు.

ఆదోనిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

కోసిగిలో పాల్గొన్న ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి

అరాచక పాలనకు చరమగీతం పాడదాం

- టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు, జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప

ప్రజాశక్తి - ఆదోని

వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు, జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప కోరారు. బుధవారం ఆదోనిలోని టిడిపి కార్యాలయంలో టిడిపి, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అంతకుముందు జనసేన కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు టిడిపి కార్యాలయం వరకు శ్రీనివాస్ భవన్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాబోవు ఎన్నికల్లో కలిసి పోటీ చేసి జనసేన టిడిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నందుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు అభినందనలు తెలిపారు. ఆదోనిలో జనసేన, టిడిపి జెండాలు ఎగిరే విధంగా టిడిపి, జనసేన కార్యకర్తలు సమన్వయంతో కలిసి పని చేయాలని ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలను కోరారు. ఉమ్మడి మేనిఫెస్టోలో అంశాలను ప్రతి గడపకూ తీసుకెళ్లి ఉమ్మడి ప్రభుత్వంలో జరిగే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అని, అలాంటి చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ జనసేన, టిడిపి కలయికతో అధికార వైసిపిలో ఆందోళన మొదలైందన్నారు. నియోజకవర్గంలో జనసేన, టిడిపి జెండా ఎగరడానికి కృషి చేస్తామని, నియోజకవర్గ సమస్యలపైనా ఇరు పార్టీల సమన్వయంతో పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, సయ్యద్ అప్సర్ బాష, వాల్మీకి వెంకటేష్, వీరేష్, మాబాష, జయరామ్, సుబ్బు, మల్లి, చాగి మల్లికార్జునరెడ్డి, మదిరె వీరేష్, జనసేన నాయకులు రేణు వర్మ, వంశీ చైతన్య మేనేజింగ్ డైరెక్టర్, జనసేన నాయకులు రమేష్ యాదవ్, రాజశేఖర్, తాహెర్ వలీ, పులి రాజు, జయరామ్, టిడిపి నాయకులు జగదీష్, రామాంజనేయులు ఉన్నారు.

మాట్లాడుతున్న టిడిపి, జనసేన నాయకులు

విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడాలి

- కాజీపురం సర్పంచి భర్త రమేష్

ప్రజాశక్తి - చిప్పగిరి

గ్రామాల్లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, విద్యుత్ తీగలు కాలి పోయినప్పుడు అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని, నిర్లక్ష్యంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదని కాజీపురం సర్పంచి రమాదేవి భర్త రమేష్ తెలిపారు. బుధవారం చిప్పగిరిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ ఆయన మాట్లాడారు. కాజీపురం గ్రామంలో స్తంభాలకు ఉన్న మెయిన్ వైర్లు కాలిన సంఘటనలు చాలా ఉన్నాయని, నిన్న మెయిన్ వైరు కాలిపోయిందని చెప్పినా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని తెలిపారు. 'మీకు రెగ్యులర్ విద్యుత్ అధికారులు లేరు. వచ్చే వరకు ఓపిక పట్టాల'ని చెప్పడం ఎంతవరకు భావ్యమని ప్రశ్నించారు. ప్రమాదాలు జరిగితే ఇలాగేనా స్పందించేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిప్పగిరిలో రాంగ్ కనెక్షన్ ఇవ్వడం వల్ల దాదాపు 30 టివిలు, ఫ్రిజ్‌లు, బల్బులు కాలిపోయాయని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు సమస్యను తెలియజేసినప్పుడు వెంటనే స్పందించి పరిష్కరించాలని విద్యుత్ అధికారులను కోరారు.

17న ఇంగలదహాల్‌లో ఉచిత వైద్యశిబిరం

- కెసి.తిమ్మారెడ్డి యూత్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్, చంద్రశేఖర్

ప్రజాశక్తి -హోళగుంద

మండలంలోని ఇంగలదహాల్ గ్రామంలో ఈనెల 17న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కెసి.తిమ్మారెడ్డి యూత్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్, చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడారు. దేవరగట్టు ఆలయ మాజీ ఛైర్మన్, శ్రీశైల ఆలయ మాజీ ఛైర్మన్ కీర్తిశేషులు కెసి.తిమ్మారెడ్డి జయంతి సందర్భంగా కెసి.తిమ్మారెడ్డి మెమోరియల్ పాఠశాల దగ్గర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కర్నూలు ఓమ్ని ఆస్పత్రి వైద్యుల సహకారంతో కెసి.తిమ్మారెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇక్కడ గుండె, అన్ని రకాల కేసులకు ఉచిత చికిత్స, మందులు కూడా ఇస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరానికి డాక్టర్ సి.ఇందుప్రకాష్ రెడ్డి, డాక్టర్ అఖిల్ రానా వస్తారని చెప్పారు.

ప్రజల మద్దతుతో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

రాష్ట్రంలో ప్రజల మద్దతుతో 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి గెలుస్తారని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం కోసిగి 4వ సచివాలయంలో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హాజరయ్యారు. ముందుగా నవరత్నాల పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాల పట్టిక (డిస్ ప్లే)ను ఆవిష్కరించారు. అనంతరం వైసిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. 2014 చంద్రబాబు హామీల పాలన, 2019 జగనన్న హామీల పాలనలోని వ్యత్యాసాన్ని ప్రతి గడపకూ వివరించాలని తెలిపారు. మళ్లీ రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలో ప్రజలకు తెలియజేయాలని కోరారు. మండల జెసిఎస్ ఇన్‌ఛార్జీ పి.మురళీమోహన్ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు బెట్టనగౌడ్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని ఎంఎస్ నగర్ సచివాలయం-23లో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి హాజరయి వైసిపి జెండాను, సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ రఘు, వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్, కమిషనర్ గంగిరెడ్డి పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని కరివేముల గ్రామంలో సర్పంచి రంగమ్మ, వైసిపి నాయకులు ఎల్‌కె.శ్రీనివాసులు ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ముందుగా గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఎంపిటిసి రంగమ్మ, వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, లుముంబా, తెర్నేకల్ సర్పంచి అరుణ్ కుమార్, వైసిపి నాయకులు దివాకర్ నాయుడు, రాజారెడ్డి, నారాయణరెడ్డి, వీరేష్, రాఘవేంద్ర పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలంలోని చిలుకలడోన గ్రామ సచివాలయం వద్ద నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి, వైసిపి జెండాను ఆవిష్కరించారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడారు. చిలుకలడోన గ్రామానికి ప్రభుత్వం నుంచి సుమారు రూ.27.85 కోట్ల లబ్ధి చేకూరినట్లు తెలిపారు. సర్పంచి గుజ్జల నాగమ్మ, ఎంపిటిసి ఆకుల లక్ష్మి, కలుదేవకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షులు వెంకటరెడ్డి, నాయకులు గుజ్జల హనుమంతు, ఆకుల ఆంజనేయులు, వీరేష్ రెడ్డి, అశ్వత్థామ రెడ్డి, కాంతా రెడ్డి, డీలర్లు వెంకటేష్, రాగన్న పాల్గొన్నారు.

కోసిగిలో వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

దేవనకొండలో మాట్లాడుతున్న గుమ్మనూరు శ్రీనివాసులు

తప్పులుంటే అధికారుల దృష్టికి తేవాలి

- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి - ఆదోని

ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్లు ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదోని నియోజకవర్గ ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సూచించారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చనిపోయినా లేదా శాశ్వతంగా వేరే ప్రదేశానికి మారినా, వారి ఓట్లు తొలగించడానికి ప్రత్యేక ఫారాలను విడివిడిగా ఇవ్వాలని కోరారు. పై సవరణలన్నీ పూర్తయిన తర్వాత ఎలాంటి తప్పులకూ ఆస్కారం లేకుండా వచ్చే జనవరి 5న ఓటర్ల జాబితా ప్రచురిస్తారని తెలిపారు. ఒకే ఫొటో ఇద్దరు వ్యక్తులపై నమోదైనప్పుడు వాటిని ప్రాథమిక విచారణ జరిపి సమస్య పరిష్కరించాలన్నారు. డెమోగ్రాఫికల్లీ ఎంట్రీకి సంబంధించి ఒక ఓటరు రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉంటే వారికి నోటీసు పంపి వారు ఏ చిరునామాకు సంబంధించిన ఓటు హక్కును వినియోగించుకుంటారో వారి వివరాలు తీసుకొని ఎక్కడో ఒక దగ్గర మాత్రమే ఓటు వినియోగించేటట్లు చర్యలు తీసుకోవాలని ఎఆర్ఒలను ఆదేశించారు. తహశీల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్, డిఎల్‌పిఒ కార్యాలయ పరిపాలన అధికారి వీరభద్రప్ప, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కాంట్రాక్టు కూలీ మృతి

ప్రజాశక్తి - నందవరం

మండలంలోని నదికైరవాడి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టు కూలీ నబి రసూల్ (39) మృతి చెందారు. ముగతి గ్రామానికి చెందిన నబి రసూల్‌ను నది కైరవాడి విద్యుత్ లైన్‌మేన్ తీగలను మార్చడానికి కాంట్రాక్టు కూలీ కింద తీసుకెళ్లారు. విద్యుత్ సరఫరా సమస్యలో భాగంగా విద్యుత్ పోల్‌ను మారుస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందారు. విద్యుత్ తీగలు మార్చే సమయంలో విద్యుత్ సరఫరా నిలిపి వేయాల్సి ఉంది. లైన్‌మేన్ నిర్లక్ష్యం వల్ల విద్యుత్ తీగల్లో విద్యుత్ సరఫరా కావడంతో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురై నబిరసూల్ అక్కడికక్కడే నేలపై కుప్పకూలిపోయారు. వెంటనే చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. విద్యుత్ పనులు చేసేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

లైన్‌మేన్ తప్పు లేదు : ఎఇ రవీంద్ర

ముగతి గ్రామానికి చెందిన కాంటాక్ట్ కూలీ నబి రసూల్ ప్రయివేట్‌గా విద్యుత్ పనులు చేసుకుంటూ ఉండేవారు. పని నిమిత్తం నదికైరవాడికి వచ్చారు. నబి రసూల్ ఎలాంటి స్తంభమూ ఎక్కలేదు. కింద నుంచే విద్యుత్ పనులు చేసుకుంటుండగా అకస్మాత్తుగా పడిపోయారు. ఆయనకు గుండెపోటు రావడంతోనే పడిపోయారు. విద్యుదాఘాతంతో మృతి చెందలేదని లైన్‌మేన్ నాకు తెలిపారు.

దళిత న్యాయవాదిపై దాడి అమానుషం

- ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ ఎల్లప్ప

ప్రజాశక్తి - హాలహర్వి



నంద్యాల జిల్లా కొలిమిగుండ్లలో న్యాయవాదిపై చెప్పులతో దాడి చేసి వీధుల్లో నడిపించడం అమానుషమని ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ గూళ్యం ఎల్లప్ప తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. దళిత న్యాయవాది మందా విజయ్ కుమార్ చేసిన తప్పేంటని ప్రశ్నించారు. ఒకవేళ తప్పు చేస్తే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, వైసిపి నాయకులు ఇలా దాడికి పాల్పడడం సిగ్గుచేటని విమర్శించారు. అన్యాయాన్ని ప్రశ్నించడమే శాపమా ఆవేదన వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. మల్లప్ప, ఉమేష్, బసవరాజు, గంగప్ప, వినీత్, శేఖర్, శర్వష్, ఈశ్వర పాల్గొన్నారు.

NAME CHANGE

I, VETAPALEM SREENIVASULU (Old Name) R/o.H.No:36-92, Chittari Street, Kurnool dist, AP., have changed my name as VETAPALEM SRINIVASULU (New Name) S/o.VETAPALEM VENKATASWAMY

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు

ఐపి నెంబర్ 23/2022

జి.నాగరాజు. ...అర్జీదారు

ఎదురు

డాక్టర్ ఎం.శ్రీనివాసులు వగైరాలు. ...రెస్పాండెంట్లు

16వ రెస్పాండెంట్ కి ఐ.పి. నోటీసు

16వ రెస్పాండెంట్ చిరునామా

శ్రీ కృష్ణ, సెంటర్ ప్లాజా,
కంటి ఆసుపత్రి ఎదురుగా, కర్నూలు.

పై అర్జీదారు మీద మరియు ఇతరుల మీద ఐ.పి నెంబర్ 23/2022 దాఖలు చేసి ఉన్నారు. మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న పై కేసు 8-12-23వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. పై కోర్టులో హాజరై తెలుపు కొనవెలను. లేని ఎడల మీ పరోక్షముగా తీర్మానించ బడును అని తెలియజేయడమైనది.

By Order of the Court

వాయిదా తేదీ 8-12-2023

జె.పి. బసవరాజు,
యస్. తారకేశ్వర్లు,
బి. శ్రీనివాసులు,
కర్నూలు.
అర్జీదారు న్యాయవాదులు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR KURNOOL.
DISPUTE No. 94/2022

Between:
M/s. Agraseni Chits Pvt. Ltd., Kurnool.
Rep., by its Manager M.V.Raghava Reddy. ...PLAINTIFF

- VERSUS -

1. M.D.Vali Pasha & 3 Others. ...DEFENDANTS

NOTICE TO OPPONENTS 1 TO 4

1. M.D.Vali Pasha S/o. M.D.Ismail, age 33 years, Muslim, Business, R/o.H.No.478, Yerigera Post, Raichur Taluk, Raichur District.
2.Rama Chandra S/o. Srinivasa Rao, aged about 58 years, Hindu, Assistant Teacher, G.L.P. School, Chennaveer Nagar, Raichur P & M & District.
3. Mallesh S/o. Durugappa, aged about 46 years, Hindu, Police Constable, Yerigera Police Station, Raichur District.
4. Vishwakranthi S/o. Basappa, aged about 43 years, Hindu, Police Constable, Kavital Police Station, Raichur Taluk, Raichur District.

పై దావా నందు డిస్ప్యూట్ కంపెనీ వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 3,12,380/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీ పై దాఖలు చేసిన Dispute 1 to 4 వరకు Opponents అయిన మీరు తేది **28-11-2023** ఉదయము 10-30 గం॥లకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని, మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 28-11-2023

By Order of the Deputy
Registrar of Chits/Arbitrator Kurnool.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR KURNOOL.
DISPUTE No. 95/2022

Between:
M/s. Agraseni Chits Pvt. Ltd., Kurnool.
Rep., by its Manager M.V.Raghava Reddy. ...PLAINTIFF

- VERSUS -

1. M.D.Vali Pasha & 3 Others. ...DEFENDANTS

NOTICE TO OPPONENTS 1 TO 4

1. M.D.Vali Pasha S/o. M.D.Ismail, age 33 years, Muslim, Business, R/o.H.No.478, Yerigera Post, Raichur Taluk, Raichur District.
2.Ahmed Hussain S/o. Shaik Sab, aged about 45 years, Muslim, Watchman, O/o. Executive Engineer, P.W.Division, Raichur.
3. Mallesh S/o. Durugappa, aged about 46 years, Hindu, Police Constable, Yerigera Police Station, Raichur District.
4. Vishwakranthi S/o. Basappa, aged about 43 years, Hindu, Police Constable, Kavital Police Station, Raichur Taluk, Raichur District.

పై దావా నందు డిస్ప్యూట్ కంపెనీ వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 3,12,380/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీ పై దాఖలు చేసిన Dispute 1 to 4 వరకు Opponents అయిన మీరు తేది **28-11-2023** ఉదయము 10-30 గం॥లకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని, మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 28-11-2023

By Order of the Deputy
Registrar of Chits/Arbitrator Kurnool.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR KURNOOL.
DISPUTE No. 93/2022

Between:
M/s. Agraseni Chits Pvt. Ltd., Kurnool.
Rep., by its Manager M.V.Raghava Reddy. ...PLAINTIFF

- VERSUS -

1. B.Lakshmi Devi & 4 Others. ...DEFENDANTS

NOTICE TO OPPONENTS 1 TO 5

1. B.Lakshmi Devi W/o. B. Dastagiri, age 56 years, Hindu, Household, R/o.H.No.50-348-L-1-1, Upstairs, Saraswathi Nilayam, Arora Nagar, Near Jammichettu, Kurnool-518002.
2.B.Anil Kumar S/o. B.Dastagiri, aged about 34 years, Hindu, Forest Section Officer, O/o. The Forest Range Office, Kurnool.
3. S.Kiran Kumar S/o. S.Paul, aged about 42 years, Christian, Junior Assistant, Forest Range Office, Dhone.
4. G.T.Srinivasulu S/o. G.Hanumanthaiah Setty, aged about 49 years, Hindu, Senior Assistant, Rural Water Supply Department, Penukonda Post and Mandal, Anantapuram District.
5. B.Naveen Kumar S/o. B.Narsappa, aged about 41 years, Hindu, System Engineer, Phonepay Pvt. Limited, Devarabenannahalli, Bengaluru.

పై దావా నందు డిస్ప్యూట్ కంపెనీ వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 8,11,182/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీ పై దాఖలు చేసిన Dispute 1 to 5 వరకు Opponents అయిన మీరు తేది **28-11-2023** ఉదయము 10-30 గం॥లకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని, మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 28-11-2023

By Order of the Deputy
Registrar of Chits/Arbitrator Kurnool.

IN THE COURT OF THE 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: KURNOOL
O.S.NO.562/2023

Syeda Shaheda Bee. ...PLAINTIFF

Versus

Smt.B.Suvarna and two others. ...DEFENDANTS

Summons to 2ND defendant

2.Achugutla Malik Basha
s/o Achugutla Abdul Nabi
D.No.2-62, Beparam Street
Kodumur Mandal and post
Kurnool Dt

Please take notice that the above mentioned plaintiff filed the above suit for cancellation of the sale deed bearing No.13699/2022 and the matter stands posted to 11.12.2023 at 10.30 AM for your appearance in person or through your Advocate and file the objections if any. If you fail to appear on that date, the matter will be decided exparte.
Hearing Date. 11.12.2023 at 10.30 AM

Schedule

A House bearing No.77/381/1, in Plot No.42 in Survey No.530.531 in Govardhan Nagar, in Kallur Gram Panchayath in Kallur Mandal, in Kallur sub-Registrar in Kurnool District

Boundaries:
East: Remaining Plot No.42 belonging to S.Venkateswarlu
West : Kallur to Pandipadu Road
North: Plot No.41 of S.Venkateswarlu
South : Plan Road 40 feet wide Road

Measurements:
East to west: 19 ½ feet or 5.9436 Mts
North to south; 22 ½ or 6.8580 Mts

Total extent:
48.75 sq.yards. valued; Rs. 1921650/-

EDIGA GIDDAIAH,
B.com., LL.B,
ADVOCATE FOR PLAINTIFF
Kurnool.
Cell : 9912993450

కానుకల లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఇఒ పెద్దిరాజు

మల్లన్న హుండీ కానుకలు లెక్కింపు

- 34 రోజుల్లో రూ. 3.57 కోట్లు ఆదాయం

ప్రజాశక్తి శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు భక్తులు గడిచిన 34 రోజులలో హుండీలలో చెల్లించుకున్న కానుకలను బుధవారం కళ్యాణ మండపంలో లెక్కించారు. కానుకల లెక్కింపులో నగదు రూ.3 కోట్ల 57 లక్షల 88 వేల 078 లభించింది. నగదుతో పాటు విదేశీ కరెన్సీలు యుఎస్ఏ డాలర్లు 649, సింగపూర్ డాలర్లు 10, మలేషియా రింగిట్స్ 50, కెనడా డాలర్లు 70, సౌదీ రియాల్స్ 5, కతార్ రియాల్సు 39, యూఏఇ దిరహంస్ 50, ఆస్ట్రేలియా డాలర్లు 440 లభించాయి. హుండీ కానుకల లెక్కింపు పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో నిర్వహించినట్లు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి పెద్దిరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి, మహాలక్ష్మి అమ్మవార్లకు హుండీలలో 79 రోజులలో భక్తులు చెల్లించుకున్న తనిఖీ అధికారి కే శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం లెక్కించారు. రూ. 36 లక్షల 54 వేల 108, మహాలక్ష్మి అమ్మవార్లకు రూ.6 లక్షల 12 వేల 973 నగదు, 29 గ్రాముల 500 మిల్లీగ్రాములు బంగారం, రెండు కేజీల వెండి వచ్చినట్లు దేవాలయం ఇఒ పాండురంగారెడ్డి, చైర్మన్ సీతా రామ చంద్రుడు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు టి.లక్ష్మీ నాయుడు, ఎం.సుశీల, లక్ష్మీదేవి, మద్దిలేటి స్వామి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి బిర్జా ముండా : డిఆర్ఒ

- ఘనంగా జన్ జాతీయ గౌరవ్ దివాస్ వేడుకలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

దోపిడీ వ్యవస్థకు వ్యతిరేఖంగా అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా అని జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాల్‌లో జన్ జాతీయ గౌరవ్ దివాస్ వేడుకలు (గిరిజన స్వాభిమాన ఉత్సవాలు-2023) ఘనంగా జరిగాయి. బిర్సా ముండా చిత్రపటానికి అతిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ బ్రిటిష్ వలస ప్రభుత్వం దోపిడీ వ్యవస్థకు వ్యతిరేఖంగా ధైర్యంగా పోరాడిన గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా అన్నారు. జన్ జాతీయ గౌరవ్ దివాస్ వేడుకల్లో భాగంగా అన్ని విద్యా సంస్థల్లో

జ్యోతి ప్రజ్వలన గావిస్తున్న డిఆర్ఓ పుల్లయ్య తదితరులు

'స్వాతంత్ర పోరాటంలో జనజాతి వీరుల త్యాగం' అంశంపై క్విజ్, వ్యాస రచన పోటీలు, సోషల్ యాక్టివిటీస్ పెద్ద సంఖ్యలో చేపట్టాలని సూచించారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ గిరిజన స్వాతంత్ర సమరయోధుల గౌరవార్థం జన్ జాతీయ గౌరవ్ దివాస్‌గా కేంద్ర ప్రభుత్వం గతేడాది ప్రకటించిదన్నారు. ఈ వేడుకలు ఈ నెల 26 వరకు వుంటాయని తెలిపారు. కార్యక్రమంలో పాణ్యం, నెరవాడ నుంచి వచ్చిన గిరిజన విద్యార్థులు చేసిన గిరిజన, లంబాడీ సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బి.హైమావతి, రాష్ట్ర గిరిజన ప్రజా సమాఖ్య అధ్యక్షులు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి కె.రవి నాయక్, ఏబిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు ఎస్. బాల నాయక్, రాష్ట్ర దళిత గిరిజన సమాఖ్య సంఘం అధ్యక్షులు డి.నాయక్, ఎరుకల సేవ సంఘం రాష్ట్ర కార్యదర్శి రామచంద్రుడు, యమ్.రవీంద్ర నాయక్, గిరిజన విద్యార్థి సమాఖ్య రాయలసీమ ఇంచార్జ్ యు.వీరన్న, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

చెంచు గిరిజనులు ఆర్థికంగా ఎదగాలి

- ట్రైఫెడ్ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్

స్టాల్‌ను పరిశీలిస్తున్న ట్రైఫెడ్ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి వందన యోజన పథకం ద్వారా అటవీ ఉత్పత్తుల కేంద్రాల వలన చెంచు గిరిజనలు ఆర్థికంగా ఎదుగుతూ ముందుకు సాగాలని ట్రైఫెడ్ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. గిరిజన స్వాతంత్ర సమరయోధులు బిర్సాముండా జన్మదిన సందర్భంగా బుధవారం స్థానిక ఐటిడిఎ పరిధిలోని గుంటూరు, ప్రకాశం, ఉమ్మడి కర్నూలు జిల్లాలోని చెంచు గిరిజనులు వైటిసి కార్యాలయంలో అటవీ ఉత్పత్తులు, చేతివృత్తులతో వస్తు ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్టాల్స్‌ను ఆయన పరిశీలించి వారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం స్థానిక రెడ్ల కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అడవిలో సేకరించిన తేనే, కుంకుళ్ళు, మారేడు గడ్డలు, కానుక పప్పు, తేనె మైనం, విస్తరాకులు అనేక రకాల అటవీ ఉత్పత్తులు, చేతి వృత్తులు, చెంచు గిరిజనులు తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా భారతదేశంలో 180 షో రూములను నెలకొల్పారని చెప్పారు. అటవీ ఉత్పత్తులే కాకుండా కాఫీ గింజలు, మసాలా దినుసులు కూడా ఆన్లైన్లో ద్వారా సరఫరా చేస్తూ గిరిజనులు ఆర్థికంగా ఎదిగి ముందుకు పోతున్నారన్నారు. ఇలాంటి అటవీ ఉత్పత్తుల కోసం కేంద్రం నుండి రూ. 1500 కోట్ల నిధులను కేటాయించిందని తెలిపారు. వివిధ రాష్ట్రాలలో ఉన్న దాదాపు 40 లక్షల మందికి ఉపాధి దొరికే విధంగా ఉందన్నారు. ఐటిడిఎ పిఒ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్ఆర్ఇజిఎస్ కింద పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. చెంచు గిరిజన పొదుపు మహిళలు 3500 మంది ఉన్నారని, వీరందరు అవగాహనను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. అనంతరం ప్రకాశం, నంద్యాల, గుంటూరు జిల్లాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎపిఒ సురేష్ కుమార్, ఆర్డిటి రీజనల్ డైరెక్టర్ పుష్ప, వైకెపి ఎపిడి కెజె నాయక్, హార్టికల్చర్ అధికారి బీసీ ధనుంజయ, ఎన్జీవో సంఘం నరసింహారెడ్డి, ఏపీ జెన్కో చీఫ్ ఇంజినీర్ కాంతారావు, మూడు జిల్లాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బైర్లూటీ సర్పంచి గురవమ్మ, చింతల సర్పంచి వెంకటయ్య, కుడుముల మూగన్న తదితరులు పాల్గొన్నారు.

చెంచు గిరిజనులను ఆదుకోవాలి

కేంద్ర ప్రభుత్వం చెంచుల గిరిజన అభివృద్ధి కోసం బడ్జెట్‌ని కేటాయించాలని, ఉపాధి కల్పించి చెంచు గిరిజన కుటుంబాలను ఆదుకోవాలని కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై. ఆశీర్వాదం కోరారు. సున్నిపెంట రెడ్ల కళ్యాణ మండపంలో జరిగిన ఆదివాసి అమరవీరుల జయంతి సందర్భంగా ట్రైఫెడ్ స్టేట్ మేనేజింగ్ డైరెక్టర్, శ్రీశైలం ఐటిడిఎ పీవో రవీంద్ర రెడ్డిలను ఆయన కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రకాశం, కర్నూలు, గుంటూరు జిల్లాల్లోని నల్లమల్ల అడవులలో, మైదాన ప్రాంతాల్లో చెంచులు నివాసం ఉంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చెంచుల అభివృద్ధి కోసం ఐటిడిఎకు బడ్జెట్ కేటాయించక పోవడం వలన చెంచు గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని చెప్పారు. అడవిలో ఉత్పత్తులు తెచ్చుకొని అమ్ముకోలేక పోతున్నారని, ఫారెస్ట్ అధికారులు అడవిలోకి రానివ్వట్లేదని తెలిపారు. ఉపాధి పనులకు వెళ్ళినప్పుడు ఫారెస్ట్ వారు జంతువుల పేరుతో చెంచులను లోపలికి వెళ్లనీయడం లేదన్నారు. స్పందించిన అధికారులు అన్ని విషయాలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో కొమరం భీమ్ చెంచు గిరిజన సంక్షేమ సంఘం నాయకులు వెంకటేష్, కన్న కొల్లమయ్య, ప్రగతిశీల యువజన సంఘం కన్వీనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గులైన్ వాసుల కల నెరవేర్చాం

- లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణం బొగ్గులైన్ వాసులకు గత 40 సంవత్సరాల ఉన్న కల నేడు నెరవేర్చామని, వారందరికీ ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, వైసిపి ప్రజలను మభ్యపెట్టే పార్టీకాదని, మాటకు కట్టుబడి నిలిచే పార్టీ అని నిరూపించామని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల పట్టణం కుందూనది సమీపంలో బొగ్గులైన్‌లో నివాసం ఉంటున్న ప్రజలకు కుందూ నది దగ్గర ఇళ్ల స్థలాలు కేటాయించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్‌డిఒ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇళ్లపట్టాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష హాజరై ఇళ్ల పట్టాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన లేఅవుట్‌లపై టిడిపి నాయకులు కోర్టుకు వెళ్లడం వల్ల కొంత జాప్యం జరిగిందన్నారు. అయితే కోర్టులో కేసులను గెలిచి పేదలకు నేడు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. టిడిపి నాయకులు పేద ప్రజలను మభ్యపెట్టే మాటలతో ఇళ్ల వద్దకు వెళ్లి నమ్మబలికేలా అసత్యపు ఆరోపణలు చేశారన్నారు. బొగ్గులైన్ వాసులకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చామని గర్వంగా చెబుతున్నామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కుందూ ప్రాంతంలో ఇళ్ల పట్టాలను అందజేశామన్నారు. విలువలైన స్థలాలను పేదలందరు సద్వినియోగం చేసుకోవాలని, త్వరలో హౌసింగ్ ద్వారా లోన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు, విద్యుత్ ఈఈ రమణారెడ్డి, కౌన్సిలర్లు, చంద్రశేఖర్, శేకిరెడ్డి అనురాధ, వైసిపి నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మునయ్య, అనిల్, అమృతరాజ్, మాభాష, అధికారులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా తదితరులు

ట్రాక్టర్ తో పంటను దున్నేస్తున్న దృశ్యం

జామ పంటను దున్నేసిన రైతు

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని ముత్యాలపాడు గ్రామానికి చెందిన రైతు తను సాగు చేస్తున్న జామ పంట తెగుళ్ల బారిన పడడంతో ట్రాక్టర్‌తో దున్నేసిన సంఘటన బుధవారం చోటుచేసుకొంది. గ్రామానికి చెందిన రైతు లింగమయ్య ఉపాధి హామీ పథకం కింద తన రెండు ఎకరాల పొలంలో రెండేళ్ళ క్రితం సుమారు 1800 జామ మొక్కలను నాటాడు. వైరస్, తెగుళ్ళ బారిన పడి పంట దిగుబడి రాకపోవడంతో దిక్కు తోచని స్థితిలో పంటను ట్రాక్టర్‌తో దున్నేయాల్సి వచ్చిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. సుమారు 3 లక్షల రూపాయలు నష్టపోయానని రైతు వాపోయాడు. ఉపాధి హామీ కింద ఇంత వరకు రావాల్సిన సొమ్ము కూడా రాలేదని తెలిపాడు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతు కోరారు.

జెండాను ఎగురవేస్తున్న చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి

సొసైటీ సేవలను సద్వినియోగించుకోవాలి

- మద్దూరు సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి

ప్రజాశక్తి - పాములపాడు

మద్దూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మద్దూరు సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి కోరారు. బుధవారం సొసైటీ వారోత్సవాలను సీఈవో ముర్తుజావలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారోత్సవాల సందర్భంగా సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రభుత్వం నుంచి వచ్చే రుణాలను, సబ్సిడీలను లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెడిడిసి బ్యాంక్ మేనేజర్ నారాయణరెడ్డి, సొసైటీ డైరెక్టర్ బాలసుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఖోఖో సబ్ జూనియర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

ప్రజాశక్తి - వెలుగోడు : వెలుగోడు పట్టణంలో ఖోఖో సబ్ జూనియర్ కోచింగ్ క్యాంప్‌ను ఎంపీపీ లాలం రమేష్, వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల జైపాల్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాల క్రీడాకారులు ఈ నెల 26న గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరగబోయే 33వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి పోటీల్లో క్రీడాకారులు పాల్గొంటారని అన్నారు. ఈ కోచింగ్ క్యాంప్‌లో పది రోజులపాటు క్రీడాకారులకు శిక్షణ ఇవ్వనున్నట్లుచ చెప్పారు. క్రీడాకారులకు భోజనం కోసం అక్షయ ఫౌండేషన్ వారు సరిపడే బియ్యం ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్ రెడ్డి, షంషీర్, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం సత్యనారాయణ రావు, ఉపాధ్యాయులు రవిశంకర్, ఫైజుద్దీన్, మొయినుద్దీన్, సురేష్ నాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి, సర్పంచి తదితరులు

అభివృద్ధి చేసిన వారిని ఆదరించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

అభివృద్ధి చేసిన వారిని ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బీరవోలు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం రూ. 31.89 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును, రూ. 13 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని, రూ. 5 లక్షలతో నూతన పైపులైను, రూ. 15 లక్షలతో హైస్కూల్ కాంపౌండ్ వాల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, సంక్షేమ పథకాల బుక్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో జగన్‌మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే పార్టీలకు, కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి, ఎంపీడీవో శివరామయ్య, ఆర్డబ్ల్యూఎస్ డీఈ ఉమాకాంత్ రెడ్డి, ఏఈ సాయికృష్ణ, ఎంఈఓ స్వరూపా రాణి, జిల్లెళ్ళ శివరామిరెడ్డి, తిమ్మాపురం సురేష్ రెడ్డి, బీరవోలు గ్రామ సర్పంచ్ పల్లె శివ లక్ష్మమ్మ, నాయకులు పల్లె నాగేశ్వర రెడ్డి , బెలుం బాలిరెడ్డి, తలారి పెద్ద నారాయణ, బెలుం సుబ్బరాయుడు, తలారి శ్రీనివాసులు, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో ఆయా గ్రామాలు, వార్డుల పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని పలు వార్డుల్లో గడపగడపకు కార్యక్రమాన్ని చేపట్టారు. 24వ వార్డు పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నుండి విడుదలయిన రూ. 20 లక్షలతో కల్వర్టు, రోడ్లు, పైప్ లైన్లనిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ షేక్ షహనాజ్, వార్డు ఇన్చార్జి రహంతుల్లా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, అడ్వకేట్ శ్రీనివాసులు, కౌన్సిలర్ కలాం భాష, సోమశేఖర్ రెడ్డి, పెద్ద కబీర్, మునయ్య, కాజావలి, మస్తాన్, కలాం, మదార్, ఖైరాత్, శ్రీనివాస్ యాదవ్, నజీర్, నారాయణ, రసూల్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కౌన్సిలర్

పశువులకు హెల్త్ కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలి

ప్రజాశక్తి - కొత్తపల్లి : గ్రామాలలో పశువులు కలిగిన రైతులు వాటికి తప్పనిసరిగా హెల్త్ కార్డులు తీసుకోవాలని ఆత్మకూరు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ అరుణ, దుద్యాల పశువైద్యా శస్త్ర చికిత్సకులు అశోక్ కుమార్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో రైతులతో ఫిక్స్ డే విజిట్, పశువిజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులు ఎంత ఆరోగ్యంగా ఉన్నాయి, పశువులు ఏ రైతుకు చెందినవి అన్న విషయాలను ఈ హెల్త్ కార్డులో పొందుపరచబడి ఉంటాయన్నారు. కాబట్టి ప్రతి రైతు తప్పకుండా పశువులకు హెల్త్ కార్డు తీసుకోవాలని చెప్పారు. బ్రూసల్లా కంట్రోల్ ప్రోగ్రామ్ కింద 4-8 నెలల వయస్సు కలిగిన ఆడ దూడలకు టీకాలు వేస్తున్నామన్నారు. అనంతరం రైతులకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు.

రూ.20.37 కోట్లతో గ్రామాల్లో సంక్షేమం, అభివృద్ధి

- ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మండలంలోని బాచాపురం, జి.జంబులదిన్నె గ్రామాలలో రూ.20.37 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి జరిగిందని ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి అన్నారు. బుధవారం జి.జంబులదిన్నె గ్రామంలో పల్లెకు పోదాం-మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి పాల్గొని మాట్లాడారు. జి.జంబులదిన్నె, బాచాపురం గ్రామాలలో పక్షపాత ధోరణి లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. 2004లో గంగుల ప్రతాపరెడ్డి హయాంలో 250 గృహాలు మంజూరయ్యాయన్నారు. 2019లో ఎమ్మెల్యేగా గంగుల బ్రిజేంద్ర రెడ్డి అయ్యాక గ్రామంలో అభివృద్ధి పనులు ఎక్కువగా జరిగాయన్నారు. రెండు ఎకరాల పొలాన్ని కొని ఇళ్ల పట్టాలుగా ఇచ్చారని తెలిపారు. పేరాయిపల్లె మెట్ట నుండి జంబులదిన్నె గ్రామానికి రాకపోకల కోసం ఎమ్మెల్యే గంగుల సహాయ సహకారాలతో వకుళా నది మీద పెద్ద బ్రిడ్జిని, చిన్న బ్రిడ్జిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బాచాపురం గ్రామంలో పంట కాలువల ఏర్పాటు, సిసి రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. బాచాపురం మెట్ట నుంచి జంబులదిన్నె వరకు తారు రోడ్డు మంజూరు అయిందని, త్వరలోనే పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి సహాయ సహకారాలతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు ఏ ప్రభుత్వాలు చేయలేదని, మళ్లీ సంక్షేమ పథకాలు కావాలంటే సిఎం జగన్‌మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యే గంగులను అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ కిషోర్ కుమార్ రెడ్డి, ఈఓఆర్డి తాహెర్ హుస్సేన్, సూపరింటెండెంట్ శ్యామల, సర్పంచి నందీశ్వరయ్య, ఉప సర్పంచి శివ నారాయణ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ రామకృష్ణ, విజయ డైరీ డైరెక్టర్ దస్తగిరి రెడ్డి, సీనియర్ నాయకులు గంగుల రామిరెడ్డి, గుద్దేటి వెంకటసుబ్బారెడ్డి, ముత్తలూరు శంకర్ రెడ్డి, నంద్యాల రాఘవరెడ్డి, ప్రతాపరెడ్డి, గజ్జల రంగస్వామి రెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన డిస్ప్లే బోర్డును ఎంపిపి ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో వైసిపి జెండాను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి

ఆంజనేయ నగర్ సమీపాన కెసి కెనాల్‌లో చేపలను తింటున్న నీటి కుక్క

కెసి కెనాల్‌లో నీటి కుక్క

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల మండలం ఆంజనేయ నగర్ గ్రామ సమీపాన కెసి కెనాల్‌లో గండ్లకాడ తూము వద్ద బుధవారం నీటి కుక్క కనిపించింది. ఈ నీటి కుక్క ఎక్కడి నుండి వచ్చిందో కానీ కెసి కెనాల్‌లో చేపలను వేటాడుతుండగా మొక్కజొన్నలు లారీల్లో లోడ్ చేసేందుకు వెళ్లిన హమాలీలు చూసి తమ సెల్‌ఫోన్లలో బంధించారు. ఇటీవల సుంకేసుల డ్యామ్ నుండి కెసి కెనాల్‌కు నీటిని విడుదల చేయడంతో ఆ నీటి వెంట నీటి కుక్క వచ్చి ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు.

రాష్ట్ర పోటీలలో మోడల్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - రుద్రవరం : కృష్ణా జిల్లా విజయవాడ రూరల్‌లో ఈ నెల 11,12,13 తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-19 కుస్తీ పోటీలలో రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థిని రమ్య ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థిని బి.రమ్య ఉత్తమ ప్రతిభతో బ్రాంజ్ మెడల్ సాధించిందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితిలలో సమాజంలో అమ్మాయిలు ఎంతో ధైర్యంతో ముందుకు పోవాలని, ఆ ధైర్యం ఆటలతోనే సాధ్యమన్నారు. ఈ సందర్భంలో పిల్లలను ఎంతో మందిని ఆటలలో తగిన శిక్షణ ఇస్తూ వారికి ఇష్టమైన ఆటలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకుపోతున్న ఫిజికల్ డైరెక్టర్ పి.శ్రీనివాసులును, రాష్ట్ర స్థాయి లో మెడల్ సాధించిన రమ్యను అందరూ కలిసి అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సురేష్ కుమార్, ఉపాధ్యాయ బృందం, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి మండలంలోని ఆయా పాఠశాలల్లో యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ గౌస్, డెన్ని జాన్సన్, జిల్లా మీడియా కార్యదర్శి అరవింద్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విడతలో దాదాపు 100 మందికి పైగా ఉపాధ్యాయులు సభ్యత్వం తీసుకున్నారని చెప్పారు. కొంత మంది ఉపాధ్యాయులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారని, పరిష్కారం కోసం యుటిఎఫ్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

వైసిపి జెండాను ఎగురవేస్తున్న మండల అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి

రాష్ట్ర అభివృద్ధి వైసిపితోనే సాధ్యం

- వైసిపి మండల అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - పాములపాడు

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ జగనే ముఖ్యమంత్రి కావాలని వైసిపి మండల అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రగుడూరు గ్రామంలో జగనే రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఆయన వైసిపి జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడాను తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి వచ్చాక ప్రజల ఖాతాల్లోకి ప్రభుత్వ పథకాలు వెళుతున్నాయని చెప్పారు. సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలన గ్రామంలోనే నిర్వహించా రన్నారు. ప్రజలు మండల కేంద్రాలకు తిరగకుండా గ్రామంలోనే సచివాలయ ఉద్యోగస్తులు, వాలంటరీలు ప్రభుత్వ పథకాలను వివరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పరిపాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు ఇన్‌ఛార్జి ఏఎన్ఆర్ నాగరాజు, మద్దూరు సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, మిట్ట కందల సర్పంచ్ చింతల నారాయణ చెలిమిల్ల ఎంపిటీసీ కే.సురేష్, సొసైటీ డైరెక్టర్ గోపాల్, మాజీ సొసైటీ చైర్మన్ ఎల్వి రమణారెడ్డి, నాయకులు జబ్బార్, వెంకటేశ్వర్ రెడ్డి, కమలాకర్, చలమారెడ్డి, పుల్లయ్య, బాలు నాయక్, హుస్సేన్ దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఇంటింటికి వైద్యం : చైర్మన్

ప్రజాశక్తి - ఆత్మకూర్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ఇంటింటికి వైద్య సేవలు అందుతున్నాయని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఆసియా మారుఫ్ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం 10వ సచివాలయం, లక్ష్మీనగర్ సచివాలయాల వైద్య శిబిరం కప్పలకుంట నలంద పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు, కో ఆప్షన్ సభ్యులు ఎంఎ.రషీద్‌కు పాఠశాల కరస్పాండెంట్ చలపతి బొకేతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వైద్య శిభిరంలో స్పెషలిస్ట్ డాక్టర్లతో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. కంటి సమస్యలకు ఆపరేషన్‌తోపాటు కంటి అద్దాలు అందజేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక రోగాలు వున్న వారిని జిల్లా వైద్యశాలకు రెఫర్ చేస్తున్నామన్నారు. అనంతరం చైర్మన్ స్వయంగా రోగులను పరీక్షించారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసరావు, వైసిపి నాయకులు బోర్ వెల్ రహీమ్, షఫీఉల్లా, ఖుద్దుస్, రఫిక్, శాలి పైల్వాన్ పాల్గొన్నారు.

చైర్మన్ డాక్టర్ ఆసియాకు స్వాగతం పలుకుతున్న నాయకులు ఎంవి చలపతి తదితరులు

పుస్తక పఠనంతో మేధస్సు పెంపు

- రెండో రోజు గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - నంద్యాల

పుస్తక పఠనం చేయడం ద్వారా విద్యార్థులు మేధస్సును పెంపొందించు కోవచ్చని ఇన్చార్జి గ్రంథాలయాధికారి ఆర్ఇ.శ్రీధర్ తెలిపారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం పింగళి సూరన స్మారక శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ లైబ్రేరియన్ ఎంసివి సుబ్బారావు, టెక్కె మున్సిపల్ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు కే.నాగశేసులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆర్ఇ.శ్రీధర్ మాట్లాడుతూ పింగళి సూరన స్మారక గ్రంథాలయంలో పుస్తక హుండీ ఏర్పాటు చేశామన్నారు. దాతలు పుస్తకాలను విరాళంగా ఇవ్వవచ్చని చెప్పారు. పాఠకులు వారి ఇండ్లలో నిరుపయోగంగా ఉన్న పుస్తకాలను ఈ హుండీలో వేసి గ్రంథాలయానికి విరాళంగా ఇస్తే విద్యార్థినీ విద్యార్థులకు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు జి.వెంకట సుబ్బారెడ్డి, హబీబుల్లా, రామకృష్ణ, యాసీన్, రామకృష్ణుడు, హరికృష్ణ, ఆదినారాయణ, వెంకటేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** చాగలమర్రిలోని మల్లెవేముల బస్టాండు సమీపంలో గల శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. సిబ్బంది లాలయ్య, పాఠకులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** పగిడ్యాలలోని గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ మాట్లాడారు. పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడు గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి సీవీ కృష్ణారెడ్డి పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను మోడల్ స్కూల్ విద్యార్థులు సందర్శించారు. **బేతంచెర్ల :** పట్టణంలోని గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ అధికారి మధు శేఖర్ పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి జలాల్ బషీర్ అహ్మద్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. రిటైర్డ్ హెచ్ఎం శ్రీరాములు, బిడిసి ఆర్గనైజర్ మాధవి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మధు మోహన్ రెడ్డి, విద్యార్థులు, పాఠకులు శైలేష్, షరీఫ్, రవికుమార్ పాల్గొన్నారు.

నానో యూరియా వాడకాన్ని ప్రోత్సహించాలి

- ఎడిఆర్ డాక్టర్ ఎన్‌సి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - బనగానపల్లె

నానో యూరియా రైతులకు ఎంతో ఉపయోగమని, వాటిని వాడేలా అధికారులు ప్రోత్సహించాలని నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం సహాయ పరిశోధన సంచాలకులు (ఏడిఆర్) డాక్టర్ యన్‌సి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం యాగంటి పల్లె కృషి విజ్ఞాన కేంద్రంలో జిల్లా స్థాయి వ్యవసాయ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వ్యవసాయ స్థితిగతులపై శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ వారు చర్చించి ప్రస్తుత బెట్ట పరిస్థితుల్లో అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ పద్ధతులపై డివిజన్ స్థాయి వ్యవసాయ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యన్‌సి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులందరూ వర్షం పడితే కొర్ర, రాగులు, శనగ మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటలను ఈ నెల చివరి వరకు విత్తుకోవచ్చని సూచించారు. నానో యూరియా ఉపయోగాలను, వాటి వాడకంపై రైతులను ప్రోత్సహించాలన్నారు. యూరియా కొరతను అధిగమించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏడిఏలు వారి డివిజన్‌లో సాగు చేసిన పంటలు, వాటి సమస్యలపై వివరించారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి టి మోహన్ రావు, కర్నూలు జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్, యూనిట్ హెడ్ ధనలక్ష్మి, బనవాసి సీనియర్ సైంటిస్ట్, యూనిట్ హెడ్ డాక్టర్ సుజాత, నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, యాగంటి పల్లె కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రెండు జిల్లాల ఏడిఏలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కృషి విజ్ఞాన కేంద్రం యూనిట్ ధనలక్ష్మి

పథకాలు వివరించేందుకే 'పల్లెకు పోదాం' : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాములపాడు

ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించేందుకే పల్లెకి పోదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. బుధవారం మండలంలోని ఎర్ర గూడూరు గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆర్థర్ హాజరై గ్రామానికి వచ్చిన ప్రభుత్వ పథకాలు, ప్రజలు లబ్ధి పొందిన పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులై ఉండి ఇంకా లబ్ధి పొందని వారు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి పథకాలను పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడివో గోపికృష్ణ, సర్పంచి మంగమ్మ బాయ్, ఎంపిటీసీ దర్గబాయ్, ఈవోఆర్‌డి శ్రీనివాసులు నాయుడు, డిప్యూటీ తహశీల్దార్ పటాన్ బాబు, వేంపేంట సర్పంచి మాణిక్యమ్మ, డైరెక్టర్ రామసుబ్బయ్య, వైసిపి మండల నాయకులు రమణారెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేశ్వర్లు, బాలీశ్వర్ రెడ్డి, రాజన్న, మధుసూదన్ రావు, భూమా రాములమ్మ, మాలిక్ భాష, అంబన్న, స్వామి దాసు తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** ఎపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 7వ సచివాలయం పరిధిలోని 12వ వార్డులో ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ కిషోర్ పట్టణ జెసిఎస్ కన్వీనర్ అబూబక్కర్, 12వ వార్డు కౌన్సిలర్ లాలు మోహన్ కృష్ణ ప్రసాద్ అధ్వర్యంలో వైసిపి జెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 12వ వార్డు మారుతి నగర్‌లో ఇంటింటికి వెళ్లి ఎపి జగనే ఎందుకు కావాలంటే అని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్, సులోచనమ్మ, కౌన్సిలర్లు అబ్దుల్ రావుఫ్, అల్లూరి కృష్ణ, చాంద్‌భాష, నాయకులు అబ్దుల్ జబ్బార్, మధుసూదన్ రెడ్డి, ఉపేంద్ర రెడ్డి, వీ.ఆర్. శీను, కురువ శీను, పి.రమేష్, బ్రహ్మయ్య అచారి, మార్కెట్ రాజు, హషం, చరణ్, ముచుమర్రి బాషా తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమపథకాలను అమలు చేస్తున్నారని జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ సోమల స్రవంతి అన్నారు. మండలంలోని గువ్వలకుంట్ల గ్రామ సచివాలయం వద్ద సర్పంచు మశమ్మ, ఎంపీడీఓఓ మేరీ అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి వైసిపి జెండాను ఎగురవేసి సంబరాలు చేశారు. కార్యక్రమంలో వీరాపురం సర్పంచు బోరెడ్డి సరస్వతి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగలక్ష్మిరెడ్డి, వైసిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, వార్డు మెంబర్లు సుంకమ్మ, రమణారెడ్డి, సువార్తమ్మ, నాయకులు రవీంద్రారెడ్డి, రామిరెడ్డి, వెంకటస్వామిరెడ్డి, మంగలి శ్రీనివాసులు, లోకేశ్వరరెడ్డి, మహేశ్వరరెడ్డి, ఎర్రమళం సర్పంచు బాల ఎల్లయ్య, నారాయణరెడ్డి, రహంతుల్లా, శ్రీనివాసులు యాదవ్, బాబురెడ్డి, కృష్ణుడు, రమేష్ బాయి, మొల్ల బాషా, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** రాష్ట్ర ప్రజల అభివృద్ధి జగనన్న ప్రభుత్వ లక్ష్యమని బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ నెంబర్ ఎస్.మూర్తి జావలి అన్నారు. బేతంచెర్ల పట్టణంలోని 4వ సచివాలయంలో సచివాలయ కన్వీనర్ చంద్రశేఖర్ అధ్యక్షతన రాష్ట్రానికి జగనన్న ఎందుకు సిఎం కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ అధ్యక్షులు మురళీకృష్ణ, కమిషనర్ రమేష్ బాబు, నాలుగవ సచివాలయం కన్వీనర్ భాస్కర్, చంద్రశేఖర్, ఖాజా హుస్సేన్, రమణ, కౌన్సిలర్ కోట్ల మధు, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **నందికొట్కూరు :** మండలంలోని బ్రాహ్మణకొట్కూరు సచివాలయం-2లో ఎపికి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. పల్లెకు పోదాం సంక్షేమ పథకాల బోర్డును వైసిపి మండల అధ్యక్షులు రవి యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం వైసిపి జెండా ఎగరవేశారు. ఇంటింటికి వెళ్లి వైసిపి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మండల జెసిఎస్ కన్వీనర్ ఓంకార్ రెడ్డి, ఎంపీపీ మురళి కృష్ణ రెడ్డి, జెడ్పిటిసి కలిమునిసా, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ రాహత్ జబ్బార్, బ్రాహ్మణకొట్కూరు సింగిల్ విండో చైర్మన్ మద్దూరు సతీష్ రెడ్డి, నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ లక్ష్మి కాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాములపాడు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

కొత్తపల్లి :డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

గిజూభాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా గిజూబాయి జయంతి

ప్రజాశక్తి - డోన్

డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎం.వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన ప్రముఖ విద్యావేత్త గిజూభాయి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. గిజూభాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు గిజూభాయి అన్నారు. గుజరాత్ రాష్ట్రంలోని చిట్టల్ నందు 1885 నవంబర్ 15న జన్మించిన గిజూబాయి భావనగర్లో పెరిగాడని, మాంటిస్సోరి విద్యావిధానంపై మక్కువ చూపి, ఆ దారిలో పయనించాలని కోరారని, పిల్లల ప్రపంచం పాఠశాలల్లో ఆవిష్కరించబడాలని, టీచర్ ఆ బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, సుబ్బారెడ్డి, వెంకటరమణ, వెంకటలక్ష్మి, లక్ష్మయ్య, రవిశేఖర్, అనంత శ్రీనివాసులు, అల్లీపీరా, రఘునాథ్, ఎస్తేరమ్మ, భూకాంత రెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, శివన్న, బాబు, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, లక్ష్మీప్రభావతి, హుస్సేన్ భాను, మునిరాజు, ప్రసాద్ రావు, మహేష్, అల్లిపీరా తదితరులు పాల్గొన్నారు.

పార్ట్ టైం జాబ్‌ల మెసేజ్‌లు నమ్మొద్దు : సిఐ

ప్రజాశక్తి - రుద్రవరం

పార్ట్ టైం జాబ్ పేరుతో వచ్చే మెసేజ్‌లను నమ్మొద్దని శిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సింగంపల్లి వంశీధర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ యూట్యూబ్ వీడియోస్ లైక్ చేయాలని, సబ్స్క్రయిబ్ చేసుకుంటే డబ్బులు లేదా బహుమతులు ఇస్తామని, హోటళ్ల రివ్యూ రాయాలంటూ సైబర్ నేరగాళ్లు సంప్రదిస్తా రన్నారు. అలా చేస్తే ముందుగా ఖాతాల్లో చిన్న మొత్తంలో నగదు వేసి నమ్మిస్తారని చెప్పారు. ఆపై పెయిడ్ టాస్క్ పేరుతో లక్షల రూపాయలు కాజేస్తారని హెచ్చరించారు. కాబట్టి మోసపూరిత మెసేజ్‌ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఒకవేళ సైబర్ నేరగాళ్ల మోసాల బారిన పడితే వెంటనే తమను సంప్రదించాలన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలోని ఆర్‌టిసి డిపోలో నేడు గురువారం నిర్వహించే డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ఎం.శశి భూషణ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గురువారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజలు, ప్రయాణికులు తమ సమస్యలను, సలహాలు, సూచనలను 9959225795 నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని కోరారు.

మాట్లాడుతున్న ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.శశి భూషణ్

ఎ.కోడూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, నాయకులు

జగనన్నతోనే సంక్షేమ రాజ్యం : ఎంపిపి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం కావాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అన్నారు. బుధవారం పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఏ.కోడూరు గ్రామంలో వైసిపి జెండాను ఆయన ఆవిష్కరించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవ రెడ్డి, సర్పంచి జ్ఞానాభరణం, వైసిపి మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జెసిఎస్ అధ్యక్షుడు ముడివేల పుల్లారెడ్డి, మాజీ ఎంపిపి దేశ వెంకట్రాంరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు భూరం శివలింగం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విక్రమ్ సింహ నాయక్, ఏ.కోడూరు నాయకులు, సహకార సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రెడ్డి, నాగరాజులతో కలిసి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని, శ్రీశైలం ఎమ్మెల్యేగా శిల్పా చక్రపాణి రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థాయి మరచి మాట్లాడితే సహించం : వైసిపి

ప్రజాశక్తి - గడివేముల

ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిని, తమను టిడిపి నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడితే సహించబోమని వైసిపి నాయకులు ద్వారం శ్రీకాంత్ రెడ్డి శిరుప శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెసరవాయి గ్రామంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యేగా కాటసాని రాంభూపాల్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాతే నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. దశాబ్దాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పెసరవాయి గ్రామాన్ని కాటసాని ప్రత్యేక చొరవతోనే సంక్షేమ పథంలో పరుగులు పెడుతోందని చెప్పారు. ఈ పురోగతిని చూసే ఎన్నడూ లేని విధంగా టిడిపి కార్యకర్తలు సైతం భారీగా కాటసాని సమక్షంలో వైసిపిలో చేరారని తెలిపారు. పరిస్థితి ఇలా ఉంటే గ్రామంలోని టిడిపి వారు అభివృద్ధి నిరోధకులుగా మారి విషం చిమ్మడం దారుణమన్నారు. ఈ నెల 14న గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యల్ని వాకబు చేయడంతో పాటు సంక్షేమ కార్యక్రమాల్ని వివరిస్తూ ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యేన్ను, తమపై ఇష్టానుసారంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. న్యాయస్థానాల్లో తీర్పులు రాకముందే తమను నేరస్తులుగా ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు. ఎవరు నేర చరితులో అందరికీ తెలుసని, ఎవరిపైన రౌడీషీటర్ నమోదు అయిందో తెలుసన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, భవిష్యత్తులోనూ కాటసానికి పూర్తి మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎవరెన్ని నాటకాలు ఆడినా, గ్రామంలో వైసిపికి తిరుగులేదనిధీమా వ్యక్తం చేశారు.

వైసిపి ప్రభుత్వం తెలంగాణ కోసం పని చేస్తుంది

- రైతుల విషయంలో రాజకీయాలు చేస్తే ఊరుకోం

- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసం కాకుండా తెలంగాణ కోసం పని చేస్తున్నట్లుగా ఉందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. బుధవారం మండలంలోని లింగందిన్నె వద్ద కెసి కెనాల్‌ను ఆమె పరిశీలించారు. అనంతరం తన కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. శ్రీశైలం జలాశయం నుంచి తెలంగాణ ప్రభుత్వం కీలకమైన ఈ సమయంలో వేల క్యూసెక్కుల నీటిని దిగువకు తరలిస్తుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కనీసం అడ్డు చెప్పడం లేదన్నారు. ఇక్కడ ఎండిపోతున్న పంటలను రక్షించుకునేందుకు నీళ్ల లేకున్నా తెలంగాణ ప్రభుత్వం మాత్రం విద్యుత్ కోసం శ్రీశైలం జలాశయాన్ని ఖాళీ చేస్తున్నారన్నారు. కెసి కెనాల్‌కు 3.8 టిఎంసిల తుంగభద్ర నీరు వాడే హక్కు ఉన్నా నీళ్ల లేవని మన ప్రాంత ప్రజాప్రతినిధులు ఎలా చెబుతున్నారని ఆమె ప్రశ్నించారు. ఓ వైపు నీరు లేక పంటలు ఎండిపోతుంటే మరోవైపు హక్కుగా ఉన్న కేసీ నీటి వాటా వినియోగంలో సత్వర నిర్ణయం తీసుకోకపోవడం ఎంతవరకు సబబన్నారు. రైతుల సమస్యలను రాజకీయంగా చూడవద్దని కోరారు. మరో రెండు రోజుల పాటు కెసికి నీరు వదిలేందుకు నిర్ణయం తీసుకున్న కలెక్టర్‌కు రైతులతో పాటు తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రైతుల బాగోగుల కోసం ఏలాంటి త్యాగానికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు.

లింగందిన్నె వద్ద కెసి కాలువను పరిశీలిస్తున్న అఖిలప్రియ

గిరిజన ఆశ్రమ పాఠశాలలను పునఃప్రారంభించాలి

- గిరిజన ఉపాధ్యాయ సంఘం

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూర్ మండలం రుద్రకోడూరు చెంచుగూడెంలోని ఆశ్రమ పాఠశాల, కొత్తపల్లి మండలం జానాల చెంచుగూడెంలోని ఆశ్రమ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించి పునః ప్రారంభించాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్ అధికారులను కోరారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చుపెట్టి గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రతి చెంచుగూడెంలో ఆశ్రమ పాఠశాలలను నిర్మిస్తే అధికారులు ఉపాధ్యాయులను నియమించకపోవడంతో మూతపడ్డాయని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో 19 ఆశ్రమ పాఠశాలలో సిఆర్‌టి ఉపాధ్యాయులు 75 మంది పని చేస్తున్నారని, గత ఆరు నెలలుగా జీతాలు అందలేదని, వెంటనే జీతాలు చెల్లించాలని, లేనిపక్షంలో త్వరలో నంద్యాల డిటిడబ్ల్యుఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని

ప్రజాదరణను ఓర్వలేక అక్రమ కేసులు : మాజీ మంత్రి

ప్రజాశక్తి - చాగలమర్రి

టిడిపికి రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తుందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దవంగలి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి వైసిపి వైఫల్యాలను వివరిస్తూ బాబు ష్యూరిటీ బాండ్లను అందజేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి వైసిపి ప్రభుత్వం రాజధాని లేకుండా చేసిందన్నారు. అభివృద్ధి గాలికి వదిలేసి ప్రచార ఆర్భాటాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి తిరిగి అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఆన్సర్ భాష, , హుస్సేన్ భాష, నాయకులు కొలిమ్ హుస్సేన్ వలి, ముల్లా అజీమ్, హనీఫ్, గఫార్, నూర్ భాషా, ఇర్షాద్, నంద్యాల స్పోక పర్సన్ సల్లా నాగరాజు, నాగేంద్ర, నరసయ్య, నరసింహయ్య పాల షరీఫ్, బషీర్ జిలేబి షరీఫ్ అబ్దుల్లా నన్నే భాష, ముక్తార్, సంజీవరెడ్డి, నరసింహారెడ్డి, బాబయ్య, రామ్మోహన్, లక్ష్మిరెడ్డి, జనార్ధనరెడ్డి, లాల్ బాషా తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** మండలంలోని ఉమ్మాయపల్లె, ఉమ్మాయపల్లె తండా గ్రామాల్లో జరిగిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసిజనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 40 వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఐవీ పక్కీరా రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎం.రామేశ్వర్ రెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి, నంద్యాల ప్రసాద్, ఆదినారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, రామ్మోహన్ నాయక్, కోటపాడు శివరామిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల : వైసిపి వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

'ఎపికి జగనే ఎదుకు కావాలి'ని అడ్డుకున్న టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని మారుతి నగర్ 12వ వార్డులో బుధవారం ఎపి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని పట్టణ, మున్సిపల్ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ కిషోర్ పట్టణ అధికారులు కౌన్సిలర్ లాల్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని తమ ప్రాంతంలో జరపరాదంటూ టిడిపి కార్యకర్తలు సగినేల వెంకటరమణ, గురుబాబు, సురేష్ తదితరులు అడ్డుకున్నారు. దీంతో స్థానిక వైసిపి నాయకులు కౌన్సిలర్ లాల్ ప్రసాద్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో అర్బన్ సిఐకి ఫిర్యాదు చేశారు. సిఐ ప్రకాష్ కుమార్ ఇరు గ్రూపులను పిలిచి విచారించారు.

ఆశా వర్కర్ల కు ఒబిఇ కార్యక్రమం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : ఎపి సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) ద్వారా హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆశవర్కర్స్ కోసం ఓబీఈ ప్రోగ్రాం నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె.సుధాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీరికి ఓపెన్ బేసిక్ ఎడ్యుకేషన్ సంబంధించి పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. జిల్లాలో ఓపెన్ బేసిక్ ఎడ్యుకేషన్ లెవెల్-సి (8వ తరగతి) విద్యార్థులు మాత్రమే ఉన్నారని, వీరికి జరగవలసిన పబ్లిక్ పరీక్షలు ఈ నెల 19న జరగనున్నట్లు తెలిపారు.

గో సంరక్షణ పథకానికి విరాళం

ప్రజాశక్తి - శ్రీశైలం : శ్రీశైలం దేవస్థానం గోవుల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన గోసంరక్షణ పథకానికి బుధవారం సంగారెడ్డి జిల్లా చెందిన సి.రాములు రూ. 1,00,116లు విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేశారు. దాతకు శేష వస్త్రాలను, ప్రసాదాలను అందజేసినట్లుగా ఆలయ అధికారులు తెలిపారు.

బంగారు నెక్లెస్ బహూకరణ : శ్రీశైలం దేవస్థానంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు బుధవారం హైదరాబాదుకు చెందిన జి.శ్రీరాములు, రాజేశ్వరిలు బంగారు నెక్లెస్‌ను బహూకరించారు. బంగారు నెక్లెస్ 29 గ్రాములు కలిగి ఉంది.ధర సుమారు రూ.1,60,00 ఉంటుంది. బంగారు నెక్లెస్ అందజేసిన దాతలకు శేష వస్త్రాలను, ప్రసాదాలను అందజేసినట్లుగా ఆలయ అధికారులు తెలిపారు.

పట్టుబడిన వాహనాలకు వేలం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్‌లో పట్టుబడిన ఆరు వాహనాలకు బుధవారం సిఐ రామానుజులు ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ రెడ్డి మాట్లాడుతూ వేలం ద్వారా రూ.1,96,650 నగదు ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

వైఎస్ఆర్ బీమా చేయించుకోవాలి : సర్పంచి

ప్రజాశక్తి - మిడుతూరు : వైయస్సార్ బీమాను ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని రోళ్లపాడు గ్రామ సర్పంచి వెంకటరామిరెడ్డి అన్నారు. మండలంలోని రోళ్లపాడు గ్రామంలో మాల కుమ్మరి ప్రవీణ్ కుమార్ అనారోగ్యంతో మంగళవారం మరణించాడు. ఎంపిడిఒ జిఎన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ప్రవీణ్ కుమార్ భార్య మాల కుమ్మరి ఎలిషమ్మకు వైఎస్ఆర్ బీమా కింద తక్షణ సహాయార్థం రూ. 10 వేలు సర్పంచి అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ కుమారి, వెల్ఫేర్ అసిస్టెంట్ యాస్మిన్, నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

డ్రెయినేజీ కాలువ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : నందికొట్కూరులోని 11వ వార్డులో డ్రెయినేజీ కాలువ నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి బుధవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాభివృద్ధిలో భాగంగా డ్రెయినేజీ కాలువ నిర్మాణ పనులను చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొండ్రెడ్డి విజయమ్మ, వార్డు ఇంఛార్జి రజిని కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ మానపాడు అశోక్, శ్రీనివాస రెడ్డి, రవి వర్మ, బాబర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు

ప్రజాశక్తి - ఆత్మకూర్ : ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహార ఉత్పత్తులు తినడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఎస్ఆర్‌పి నరేంద్ర గౌడ్ తెలిపారు. బుధవారం ఆత్మకూరు మండలం కొట్టాలచెరువు గ్రామంలో ఆరోగ్యం, పోషణ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు ఫుడ్ బాస్కెట్ అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచి నాగలక్ష్మి, ఎఎన్ఎం, విఎఎ అశోక్, ఎంఎం సయ్యద్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE NAME

Pathangay Mohana Krishna Rao (old name) s/o. Pathangay Venkata Subbarao, House H.no. 28-805A2- 4, NGO's colony, Nandyal - 518501, Nandyal district, Andhra Pradesh. Here by state that I have changed my name pathangay Mohana Krishna Rao, (old name) to pathangay Mohan Krishna Rao (new name) and known as pathangay Mohan Krishna Rao.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE: NANDYAL
O.S.1121/2019

Naraboina Krishna Murthy. ...Plaintiff
Vs
Naraboina Venkata Subbaiah @ Bullanna. ...Defendent

SUIT SUMMONS TO DEFENDANT

Naraboina Venkata Subbaiah (@ Bullanna,
S/o. Pedda Pullaiah,Yerraguntla vilage,
Bandi Atmakur mandal, Kurnool District (Old)
Nandyal District (New)

Take notice that the plaintiff has filed the above suit you for recovery of amount of Rs.1,31,000/- due under promissory note, and the said case posted on 01-12-2023 for making your appearance. In case of default in appearing on 01-12-2023 at 10-30 A.M. before the above court, the suit willbe deciding experty.

(కోర్టు వారు ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 01-12-2023

M. Siva Sankara Reddy
K. Gouri Shankar
Advocates, Nandyal

IN THE COURT OF PRINCIPAL, JUNIOR CIVIL JUDGE: NANDYAL
O.S.510/2021

Kasi Reddy Venkata Lakshmi Reddy. ...Plaintiff.
Vs
Dasari Chinna Ranga Swamny. ...Defendant

SUIT SUMMONS TO DEFENDANT

Dasari Chinna Ranga Swamy,
S/o Dasari Venkata Taaneesha,
Manchala Katta Village Gadiveemula
Mandalam, Kurnool District (Old),
Nandyal District (New)

Take notice that the plaintiff has fled the above suit you for recovery of amount of Rs.62.053/- due undar promissory note, and the said case posted on 30-11-2023 for making your appearance. In case of detault in appearing on 30-11-2023 at 10-30 A M before the above court, the suit will be deciding experty.

(కోర్టు వారు ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 30-11-2023

M. Siva Sankara Reddy
K. Gouri Shankar
Advocates, Nandyal